

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 13, సెప్టెంబర్ 2025 — 16 పేజీలు


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహాముత్తారం మండలంలో 2కోట్ల30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం, మండలంలోని వివిధ గ్రామాల్లో 70లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7గ్రామ పంచాయతీల్లో 1కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

మహాముత్తారం, ప్రభాతవార్త






## విద్యార్థులు చక్కగా చదువుకుని

# గొప్ప స్థాయికి ఎదగాలి..

2లో

- పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు..
- విద్యార్థులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- 2కోట్ల30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంభం
- అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన

# ఇ కేవైసీ తప్పనిసరి


2లో

- కుటుంబ సభ్యులంతా ఇ కేవైసీ చేయించుకోవాలి
- 10 ఏండ్ల తర్వాత కొత్త కార్డులు..
- నూతన కార్డు దారులకు ఈ నెల నుండి బియ్యం పంపిణీ





ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేసే ప్రక్రియ ప్రారంభించింది. మార్చి 30న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా జులై 14న తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం అందజేస్తున్నారు.



విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్న కళాశాల యాజ మాన్యం

# డబ్బులు కట్టండీ..

## అడ్మిషన్ క్యాన్సిల్ చేసుకోండీ..!

2లో

ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మీషన్ తీసుకున్న విద్యార్థులకు ఆయా సంస్థలకు చెందిన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారు... విద్యార్థులు ఒక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందితే తిరిగి వేరే కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలంటే మొదట తీసుకున్న అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తే కానీ విద్యార్థి కోరుకునే కళాశాలలో అడ్మిషన్ పొందడం వీలుకాదు. దీనిని ఆసరా చేసుకున్న కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులనుంచి వేలకు వేలరూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ



# కూటి కొరకు కోటి విద్యలు

- తరాలు మారినా.. తలరాతలు మారడంలేదు
- రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు
- చేతివృత్తులే వారికి జీవనాధారం

2లో

భారతదేశ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా కొందరి తలరాతలు మాత్రం మారడం లేదు. పేదవారు పేదవారిలాగే ఉంటే ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు నేటికి ఈ సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. వివరాలు2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త

# విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదగాలి..

పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు..

విద్యార్థులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

2కోట్ల30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంభం

అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన

**మహముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహాముత్తారం మండలంలో 2కోట్ల30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం, మండలంలోని వివిధ గ్రామాల్లో 70లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7గ్రామ పంచాయతీల్లో 1కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించి టీచర్ల నియామకం చేపట్టామని, 10సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్‌లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని



తెలిపారు. విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు. గ్రామంలో ఒక్కరు చదువుకున్నా వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు. 10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజాబాపు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల-సమ్మయ్య, డీఈఓ ముద్రమళ్ల రాజేందర్, మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, ఈఈలు, కెజిబివి ఎస్ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇ కేవైసీ తప్పనిసరి

కుటుంబ సభ్యులంతా ఇ కేవైసీ చేయించుకోవాలి

10 ఏండ్ల తర్వాత కొత్త కార్డులు..

నూతన కార్డు దారులకు ఈ నెల నుండి బియ్యం పంపిణీ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేసే ప్రక్రియ ప్రారంభించింది. మార్చి 30న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా జులై 14న తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం అందజేస్తున్నారు. కొంతకాలంగా రేషన్ కార్డులు లేకపోవడంతో ఎంతోమంది పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. రేషన్ బియ్యం అందజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. ఇక కొత్త కార్డులకు ఇ కేవైసీ చేయించుకుంటేనే రేషన్ బియ్యం ఇస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులంతా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. అదేవిధంగా చౌక ధరల దుకాణాలకు వెళ్లి ఈ పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్దులను అప్డేట్ చేయించుకోవాలి. లేని పక్షంలో బియ్యం ఇవ్వడం ఇబ్బంది కలుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వము సూచిస్తున్నప్పటికీ నిరక్ష్యం చేశారు. దీంతో అధికారులు ఈ కేవైసీ తప్పనిసరి అని పేర్కొంటున్నారు. కొత్తగా జిల్లాలో రేషన్ కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల రేషన్ కూడా కేటాయించారు.

ఇప్పటివరకు కొద్ది మంది ఈ కేవైసీ చేయించుకోలేదని మిగతావారు వెంటనే చేయించుకోవాలని లేనిపక్షంలో బియ్యం బందు చేస్తామని కేంద్ర ప్రభుత్వము ఇంతకుముందే పేర్కొంది. బినామీలు బియ్యం తీసుకోకుండా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వము పకడ్బం దీగా చర్యలు చేపట్టింది. ఆధార్ కార్డును ఈపాస్ యంత్రానికి అనుసంధానం చేయడంతో బినామీలు బియ్యం తీసుకునేందుకు వీలు లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఈ కేవైసీ నిబంధన అమలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కొందరు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకవేళ ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్డేట్ ప్రక్రియ పూర్తి చేయించుకున్నప్పటికీ ఈ కేవైసీ ప్రక్రియలో వేలిముద్రలు రావడం లేదు. ఆధార్ అప్డేట్ చేయించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఈ కేవైసీ పూర్తికాక రేషన్ బియ్యము పొందలేని పరిస్థితి నెలకొంటుంది. సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి రేషన్ కార్డులకు దరఖా స్తులు చేసుకునే వారి సంఖ్య పెరిగింది. ఇప్పటికీ ఎంతోమంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ప్రతి సోమవారము కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో సైతం ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రతి ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డు అవసరం కావడంతో అర్హులంతా కార్డుల కోసం ఎగబడుతున్నారు.

# డబ్బులు కట్టండీ.. అడ్మిషన్ క్యాన్సిల్ చేసుకోండీ..!

- విద్యార్థులకు చుక్కలుచూపిస్తున్న కళాశాల యాజమాన్యం..!!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఆయా సంస్థలకు చెందిన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారు... విద్యార్థులు ఒక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందితే తిరిగి వేరే కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలంటే మొదట తీసుకున్న అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తే కానీ విద్యార్థి కోరుకునే కళాశాలలో అడ్మిషన్ పొందడం వీలుకాదు. దీనిని ఆసరా చేసుకున్న కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులనుంచి వేలకు వేలరూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి సంఘటన శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను ముప్పుతిప్పలు పెట్టి వేలకు వేలు వసూలు చేసినట్లు సమాచారం. ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లకోసం ప్రభుత్వం ఆగస్టు 31వ తేదీ వరకు గుడువు పెట్టింది. కాగా, ఇంకా నమోదు చేసుకోని విద్యార్థులకోసం ఈనెల 11, 12వ తేదీల్లో అవకాశం కల్పించారు. ఈవిషయం తెలిసిన ప్రైవేటు కళాశాలలో అడ్మిషన్‌లు పొందిన కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలకు వెళ్లేందుకు నిర్ణయించుకోగా, ప్రైవేటు కళాశాలలో అడ్మిషన్ పొందిన వారు ఆక్కడ వారి అడ్మిషన్‌ను క్యాన్సిల్ చేస్తే కానీ వీరు ప్రభుత్వ కళాశాలలో తిరిగి అడ్మిషన్ పొందలేరు. ఇదే అదనుగా భావించిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులనుంచి అడ్మిషన్ ఫీజు, హాస్టల్ ఫీజు వగైరా ఫీజుల రూపేనా వేలల్లో వారినుంచి దండుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. కొంతమంది విద్యార్థులు ప్రైవేటు కళాశాల నుంచి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో అడ్మిషన్‌కోసం వెళ్లగా వారు అడ్మిషన్ పొందారని ఆ కళాశాలలో అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తేకానీ తిరిగి అడ్మిషన్ పొందలేరని తెలుపడంతో తిరిగి విద్యార్థులు ప్రైవేటు కళాశాలకు చేరుకోగా మూడురోజులుగా సదరు ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఏదో ఒకసాకుతో తిప్పి పంపించారని, ఈనెల 12వ తేదీ చివరి తేదీన అడ్మిషన్ చివరితేదీ కావడంతో విద్యార్థులనుంచి ఫీజుల రూపేన వేలకు వేలు వసూలు చేశారని, ఈసందర్భంగా ఒక్కో విద్యార్థి నుంచి అడ్మిషన్‌కు 5వేల వరకు వసూలు చేశారని, కొంతమంది నుంచి హాస్టల్ ఫీజుతో కలుపుకుని 20వేలు కడితేనే అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తామని తెలుపడంతో డబ్బులు కట్టలేక సమయం మించి పోతుండడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. చివరకు ప్రైవేటు జూనియర్ కళాశాల వారుచేస్తున్న విషయాన్ని డీఐఈవోకు తెలియచేయడంతో వెంటనే స్పందించి సదరు విద్యార్థులకు అడ్మిషన్‌లు ఇచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియచేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రైవేటు జూనియర్ కళాశాల కానీ, పాఠశాలలో విద్యార్థుల నుంచి వారు వసూలు చేస్తున్న ఫీజుల విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కూటి కొరకు కోటి విద్యలు

తరాలు మారినా.. తలరాతలు మారడంలేదు

రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు

చేతివృత్తులే వారికి జీవనాదారం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా కొందరి తలరాతలు మాత్రం మారడం లేదు. పేదవారు పేదవారిలాగే ఉంటే ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు నేటికి ఈ సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళితె.. పట్టణంలోని స్థానిక బయ్యారం-మహబూబాబాద్ రోడ్డు ఆర్తీగార్డెన్ సమీపంలో 75ఏళ్ల వృద్ధుడు వల్లపు సాయిలు రోళ్లు తయారు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన తాత ముత్తాల నుండి వస్తున్న పనిని వదలకుండా లాభం తక్కువైనా ఆ వృత్తినే కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతడు ములుగు జిల్లా అడవి మల్లంపల్లికి చెందిన వృద్ధుడు వల్లపు సాయిలు అనేక ఏళ్లు స్వస్థలం ములుగు జిల్లాలో వృత్తిని కొనసాగించి అక్కడ గిట్టుబాటు కాకపోవడంతో ఇటీవల మహబూబాబాద్ జిల్లాకు వలస వచ్చాడు. ఇక్కడ బెస్‌మెంట్ రాయిని ఖరీదు చేసి రోడ్డుప్రక్కన ఆ బండరాయిని చేతితో రోళ్లను తయారుచేస్తుండేవాడు. రోజు మొత్తం చిన్నవి అయితే మూడు, పెద్దవి అయితే రెండు రోళ్లు తయారుచేస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ రోళ్లలోనే మహిళలు పచ్చళ్లు, అన్ని రకాల వంట సామాగ్రిని నూరుకునేవారన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికత వల్ల రోళ్లకు బదులుగా మిక్సీలు, గ్రైండర్‌లు రావడంతో రోళ్ల వాడకం తగ్గిందని తద్వారా మాకు గిరాకి పడిపోయిందని ఆవేదనతో చెప్పాడు. చిన్న రోలు అయితే రూ.250/-, పెద్ద రోలు అయితే రూ.500/-చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన దానిలో ఖరీదు చేసిన ధనం పొగా రోజుకు 300చొప్పున మిగులుతుందని పెరిగిన నిత్యవసర సరకులతో తమకు ఏమి సరిపోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా లాంటి చేతివృత్తుల వారిని ప్రొత్సహించి లోన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## చెరువు కొమ్ముతండ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని చెరువు కొమ్ముతండా గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా భూక్య రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొర్ర ముస్తానాయక్, బోడ శ్రీను, ఉపాధ్యక్షులుగా బోడ రెడ్డి, వాంకుడోతు లక్ష్మణ్, ప్రధాన కార్యదంర్శిగా భూక్య వస్రం, కార్యదర్శిగా భూక్య రవి, కోశాధికారిగా బోడ బాలులు నియమితులయ్యారు. ఇందులో ముఖన అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ మాట్లాడుతూ కార్యకర్తల పనితీరుపైన్నే పార్టీ ఆధారపడి ఉంటుందన్నారు. సమర్ధవంతంగా పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యనాయక్, మాజీ జడ్పిటిసి రమాబాయి మైబుసింగ్, ఉపాధ్యక్షుడు ఈర్యానాయక్, చెవ్వ వెంకన్న, భూక్య భాస్కర్, అమిరోద్దిన్, బండి హరీ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని అడవిరంగాపురం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా భాస్కర్ విదులు నిర్వహస్తున్నారు. ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ శుక్రవారం గణితం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందిన భాస్కర్‌ను శాలువా మెమోంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకయ్య, నరహరి, తిరుపతిరెడ్డి, ఎస్‌కె అహ్మద్, భద్రయ్య, నాగిరెడ్డి, శ్రీనివాసచారి, వెంకటరావు, పద్మజ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

**I, VEMULA ANUSHA, D/O VEMULA RAJAMOGILI,** post and mandal Bhupalpally, Jayashankar Bhupalpally District, Telangana state, Pin-506169 have changed my name to KUDIKALA ANUSHA for all future purpose.

## రసాయన ఎరువులను మితంగా వాడాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



రైతులు రసాయన ఎరువులను మితంగా వాడి భూసారాన్ని కాపాడాలని జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడని వరి పంటను క్షేత్రప్రదర్శన చేపట్టి రైతులకు పలు సూచనలు చేశారు. రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు పచ్చిరొట్టను విరివిగా వినియోగించడం ద్వారా భూసారం విరివిగా పెరుగుతుందని, నేలలో సరిపడా కర్బనశాతం మెరుగు పడుతుందని, భూమి గుల్లబారి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తద్వారా పర్యావరణం పరిరక్షించబడుతుందని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో భూమిలో మేలు చేసే కీటకాలు వృద్ధిచెంది పంట చీడపీడల నివారణ సాధ్యమవుతుందని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించవచ్చన్నారు. ఆమె వెంట ఏవో కావటి రామారావు, ఏఈవో మేఘన, రైతులు ఉన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్‌లో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



గార్ల రైల్వేస్టేషన్ ప్రధాన మౌలిక సమస్యలు అయిన వాటర్, టాయిలెట్స్, లైట్లు, డిస్‌ప్లే, చెత్తచెదారం, వెయిటింగ్ హాల్ తదితర సౌకర్యాలు కల్పించాలని గార్ల స్టేషన్ పరిశీలనకు వచ్చిన రైల్వే ఏడి ఎస్ ఆంజనేయులుకు అఖిలపక్షం యూవత శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా అధనంగా ప్లాట్‌ఫారం పెంచాలని, అందుబాటులో ఉన్న జీవాంజిపల్లిలో రైల్వే అండర్‌గ్రౌండ్ పనులు అసంపూర్తిగా చేశారని తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేయాలన్నారు. అలాగే రైల్వేస్టేషన్‌కు అందుబాటులో ఉన్న రాంపురం ఏరియాలోని గ్రామాలకు మూడవ రైల్వేలైన్ పడుతున్నందున అలాగే పాకాలేటిపై రైల్వే బ్రిడ్జి ఉన్నందున సుమారు 5వేల ప్రజలకు రాకపోకలకు రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు వెంటనే చేయాలన్నారు. స్పందించిన అధికారి సంబందిత అధికారులకు ఫోన్‌చేసి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని తెలిపినట్లు చెప్పారు.

## గోపాలపురం గ్రామంలో ముళ్లపొదలు తొలగింపు

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న జనతా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డోజర్‌తో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలు ఉండడంతో ప్రయాణికుల కు పాదచారులకు ద్విచక్రవాహనాలకు ఇబ్బంది కలగకుండా ముళ్ల పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాదాం భాస్కర్, ముప్పారపు జగదీష్, తిమ్మంపురం శ్రీనివాస్, నీలం రాజు, రవి శంకర్, ముప్పరపు రాజు, శోనబోయిన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లిలో ప్రారంభమైన బొడ్డెమ్మ

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా బొడ్డెమ్మ ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. మహిళలు రంగురంగు పూలతో ఏర్పాటు చేసుకుని ఒక ప్లేటులో పేర్చుకొని మధ్యలో గౌరమ్మను పెట్టుకొని తొమ్మిది రోజులు బొడ్డెమ్మను ఆడుకుంటారు. ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక జాము అయే చందమామ అని పాటలు పాడుకుంటారు. తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టి పడేలా మహిళలు పాడుకుంటారు. తొమ్మిదవ రోజు బొడ్డెమ్మను చెరువులో వేస్తారు. ఈ కార్యక్రమంలో మహిళలు రావుల కవిత, ప్రణీత, స్వప్న, మంజుల, అనసూయ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ సంతకాలు చేసిన అంగన్వాడి టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

**-బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు శ్రీను**

చిన్నగూడూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



ఫోర్జరీ సంతకాలు చేసిన అంగన్వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శాగంటి శ్రీను సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అంగన్వాడి టీచర్, మరో ముగ్గురు అంగన్వాడి టీచర్లు 25మంది అంగన్వాడి టీచర్ల సంతకాలు ఫోర్జరీ చేయడం దారుణమన్నారు. సంతకాలు ఫోర్జరీ చేయడం అనేది తీవ్రమైన నేరంగా పరిగణిమిస్తున్నామన్నారు. సంతకాల ఫోర్జరికి పాల్పడిన అంగన్వాడి టీచర్‌లను తక్షణమే సస్పెండ్ చేసి దళిత అధికారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## శభాష్ టేకుమట్ల పోలీస్

**అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రభావం**

**ప్రమాదం నుంచి కూలీలను, ట్రాక్టర్ డ్రైవర్లను కాపాడిన పోలీస్**

సెప్టెంబర్ 12 ప్రభాతవార్త టేకుమట్ల

మండలంలోని గరిమిళ్ళపల్లి గ్రామం, ఒడేడు గ్రామాల మధ్య గల మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిగా అకస్మాత్తుగా పెరిగిన వరద నీటిలో చిక్కుకున్న కూలీలను, ట్రాక్టర్ డ్రైవర్లను కాపాడిన టేకుమట్ల పోలీస్ సిబ్బంది. గురువారం భారీ వర్షాల నేపథ్యంతో గరిమెళ్ళ పెల్లి, ఒ డేడు గ్రామాల మధ్యగల మానేరు చలివాగు లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కొరకు ఇసుక పోసేందుకు. పోయిన 7 మంది కూలీలు, 9 మంది ట్రాక్టర్ డ్రైవర్లు వరద నీటిలో చిక్కుకొని ప్రాణాలు అరచేతుల పెట్టుకొని బిక్కు బిక్కు మని ఎదురుచూస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీస్ అధికారులు, జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, చిట్యాల సిఐ మల్లేష్, స్థానిక తాసిల్దార్ విజయలక్ష్మి, టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్, సంఘటన స్థలానికి చేరుకొని వరదలో చిక్కుకుపోయిన కూలీలను, ట్రాక్టర్ డ్రైవర్లను, గ్రామస్తుల సహకారంతో తాళ్ల సహాయంతో సురక్షితంగా గడ్డకు చేర్చారు. వరద ప్రభావం ఎక్కువ ఉండటంతో మరికొన్ని ట్రాక్టర్లను తీసుకు రాలేకపోయారు. వరదలు చిక్కుకపోయినా వ్యక్తులను కాపాడిన పోలీస్ సిబ్బందికి, ఉన్నత అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాణాలకు తెగించి వ్యక్తులను కాపాడిన పోలీస్ సిబ్బంది మహేందర్ కు ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ రెస్క్యు ఆపరేషన్లు పోలీస్ సిబ్బంది రమేష్, సందీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే ఏచూరికిచ్చే నిజమైన నివాళి

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం లు అన్నారు. శుక్రవారం రాజారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఈ సభలో వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగమణి, ఎల్లయ్య, మౌనిక, లోకేశ్వరరావు, సత్యం, బాబు, రమా, మహేశ్వరరావు, వీరభద్రం, కొండయ్య, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, నాగరాజు, గఫూర్, సుజాత, ఉమావతి, వీరభద్రం, సర్వర్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

## డైలీ వైజ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:




గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవైజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఎజిహెచ్ఎస్ పాఠశాల ఎదురుగా శుక్రవారం తలపెట్టిన నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు జిల్లా గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, నూతన మెనూ ప్రకారం అదనంగా కార్మికులను ఏర్పాటు చేయాలని, రూ.10లక్షల ప్రమాదబీమా చెల్లించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో వీరన్న, సత్యం, నర్సింహరావు, వెంకటేశ్వర్లు, బాబురావు, వెంకన్న, కార్తీక్, శేఖర్, వెంకటరమణ రావు, నవీన్, శోభారాణి, లక్ష్మి, పార్వతి, జానకమ్మ, తార, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారయణ

మరిపెడ, సెప్టెంబర్12, ప్రభాతవార్త:

మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారయణ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఏపీఓ భీమా, సీనియర్ అసిస్టెంట్ జయ, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌బాబు, సౌజన్య, టైపిస్టు అరుణ, టిఏలు నెహ్రూ సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా మునీర్, చైతన్య తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






# గొర్రెలపై పిడుగు రూపంలో విరుచకుపడిన విపత్తు

-పిడుగుపాటుతో 100 గొర్రెల మృత్యువాత..
-పెద్దంపేట సమీపంలో చోటుచేసుకున్న ఘటన
-కన్నీరు మున్నీరవుతున్న గొర్రెల కాపరులు
-ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వేడుకోలు..



మహదేవపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుల సుమారుగా 100 గొర్రెలు గురువారం కురిసిన అత్యంత భారీ వర్షానికి, పిడుగు పడి మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళితే..మహదేవపూర్ మండలం పెద్దంపేట సమీపంలోని గోదావరిలో మేతకు వెళ్లి గొర్రెలు పడుకున్న క్రమంలో సుమారు 9గంటల సమయంలో గొర్రెలపై పిడుగు రూపంలో విపత్తు విరుచుకుపడింది. ఒక్కసారిగా 100 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మొత్తం గొర్రెలు అంబటిపల్లి గ్రామానికి చెందిన కాట్రేవుల శ్రీశైలంకు చెందిన 11, కాట్రేవుల మల్లేష్‌కు చెందిన 10, కాట్రేవుల కత్తరసాలుకు చెందిన 21, కాట్రేవుల ఆదికి చెందిన 20, కాట్రేవుల పున్నం చందర్‌కు చెందిన 15, కాట్రేవుల కళ్యాణ్‌కు చెందిన 17 ఒకే కుటుంబానికి చెందిన వారివే కావడంతో కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమకు జీవనాధారంగా భావించే గొర్రెలు కళ్ళముందే మృత్యువాత పడడంతో శోక సముద్రంలో మునిగిపోయారు. నష్టపోయిన రైతులను స్థానికులు విచారిస్తూ ఓదార్చారు. మృత్యువాత పడ్డ గొర్రెల రైతులను ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

## చికిత్స పొందుతూ రేషన్ డీలర్ రాజయ్య మృతి

చిట్యాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త;



మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన రేషన్ డీలర్ దాసరవు రాజయ్య (75) ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. రాజయ్య గత నెల 29న ద్విచక్ర వాహనంపై చైన్ పాక గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు కప్పి కిందపడి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభం
### పల్లెల్లో నెలకొన్న పండగ వాతావరణం

రేగొండ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



ఆధునిక విధానాలు ఎన్ని వచ్చినా తెలంగాణ పల్లెలు, పట్టణాల్లో సంస్కృతి సంప్రదాయాలు ఇంకా కొనసాగుతున్నాయి. బతుకమ్మకు ముందు జరుపుకునే బొడ్డెమ్మ వేడుకలను రేగొండ, గోరి కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టమన్నుతో గౌరమ్మను తయారుచేసి వివిధ రకాల పూలతో అలంకరించి యువతులు, మహిళలంతా కలిసి బొడ్డెమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలతో ఉల్లాసంగా గడిపారు. రేగొండ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మహిళలంతా ఒక్కచోట చేరి బొడ్డెమ్మ చుట్టూ చేరి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతుండగా పండుగ వాతావరణం నెలకొంది. తొమ్మిది రోజులపాటు బొడ్డెమ్మను కొలిచి 9వ రోజు నిమజ్జనం చేస్తామని మహిళలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించేందుకు ప్రతి మహిళా పాట పడుతుందని మహిళలు అంటున్నారు.

## భూపాలపల్లిలో విధుల్లో చేరిన జీపీఓలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భూపాలపల్లి పరిధిలో గల నియామకమైన 17మంది జీపీఓలు శుక్రవారం విధుల్లో చేరారు. భూపాలపల్లి-1 దూలం కిరణ్, భూపాలపల్లి-2 పాగె రాజశేఖర్, కొంపల్లి బందెల జితేందర్, గుడాడ్‌పల్లి లావణ్య, జంగేడు బండి శ్రీనివాస్, దీక్షకుంట అనిల్, పందివంపుల తిరుపతి, కమలాపూర్ సందీప్, గొల్లబుద్దారం రవీందర్, రాంపూర్ షైది, నందిగామ కుమార్, పంబాపూర్ సంగీత్, ఆజంనగర్ మానస, ఎస్‌ఎం కొత్తపల్లి రాజబాబు, గొర్లవీడు కర్నాకర్, నాగారం వెంకటేష్, నేరేడుపల్లి రవీందర్‌లు విధుల్లో చేరినట్లు తెలిపారు.



## మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు
### -అన్నారం మాజీ ఎంపిటిసి మంచినీళ్లు దుర్గయ్య

కాళేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం నుండి కుంట్లం వరకు 12 కిలోమీటర్ల డబల్ రోడ్డుకు 22 కోట్ల నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అన్నారం మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య పలుగుల, కుంట్లం ప్రజల తరఫునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం నుండి కుంట్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు సౌకర్యాంతమైన రవాణా జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాళేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నేడు అనగా శనివారం సబ్‌స్టేషన్ మెంటనెన్స్ దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన చిక్కుల రమేష్ పురుగుల మందు తాగి మృతి చెందాడు. గ్రామపంచాయతీ కరెంటు బోరు బావుల విషయంలో అందరికీ చురుకుగా పనిచేసే వ్యక్తి అయిన నేపథ్యంలో మీనాజీపేట, కిష్టాపూర్ గ్రామాల నుండి రమేష్ కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.6,500నగదును ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ ఒలపు శంకరయ్య, తిప్పని సమ్మయ్య, గోడిశాల తిరుపతి, సముద్రాల రాజగోపాల్, బిలుగు తిరుపతి, తిప్పని సురేష్, తిప్పని తిరుపతి, కంకణాల చంద్రమౌళి, చీర్ల సతీష్, కొవ్వూరు తిరుపతి, మేకల ఐలయ్య, తిప్పని రవి, పిల్లి తిరుపతి, గోడిసెల వెంకటేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నో ఏండ్ల కళ..సాకారం అవుతున్న వేళ

-కాళేశ్వరం నుండి పలుగుల డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు
-7కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుకు 22కోట్ల నిధులు
-నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహదేవపూర్ మండలం కాళేశ్వరం నుండి పలుగుల 7కిలోమీటర్ల డబల్ రోడ్డుకు 22కోట్ల నిధులు ప్రభుత్వం నుండి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేశారు. కాళేశ్వరం నుండి పలుగుల డబల్ రోడ్డు నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాళేశ్వరం నుండి పలుగుల డబల్ రోడ్డు నిధులు మంజూరు సంబంధించిన పలుగుల, కుంట్లం, కాళేశ్వరం, మద్దులపల్లి గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్గి ఉండాలి
### -పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక

కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జగ్గయ్యపల్లి, దామరకుంట టిజిడబ్ల్యుఆర్‌ఈఎస్ బాలికల హాస్టల్‌లో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలకు హాస్టల్లోని బాలికలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడమైనట్లు తెలిపారు. డ్రైడే ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ, బాలికలకు పర్సనల్ హైజిన్ హ్యాండ్ వాషింగ్‌ల గురించి అవగాహన కల్పించడమైనదన్నారు. హాస్టల్లోని వంటశాలను, స్టోర్ రూమును సందర్శించి తగినసూచనలను తెలియజేశారు. ప్రతి శుక్రవారం, మంగళవారము తప్పనిసరిగా డ్రైడే నిర్వహించుకోవాలని తెలియజేశారు. చింతకాని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, మహిళ హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ సరోజన, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి గ్రా, ఆశా కార్యకర్తలు జయప్రద, నాగమణి, సంధ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో పంటప్టపోయిన పంటలను పరిశీలించిన పెద్ది

**-వ్యవసాయ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి**

**-ప్రతి పంటకు 50వేల ఆర్థిక సహాయం అందించాలి**

**ఖానపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



యూరియా సమయానికి అందక దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం మండలంలోని గొల్లగూడెం తండా, మంగళవారిపేట గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత వలన గిరిజనులతోపాటు సన్న చిన్న కారు రైతుల యొక్క పత్తి, వరి, మొక్క జొన్న, పంటలు పూర్తిగా ఎర్రబడి పోతున్నాయని, పశువులను మేపే దుస్థితి వచ్చిందన్నారు. దీనికి ముమ్మాటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నైతిక బాధ్యత వహించాలన్నారు. పెట్టుబడి మొత్తం పూర్తయినది ,కోత దశ ఏరుకునే దశకు వచ్చింది, ఒక యూరియా బస్తా దొరికితే ప్రతి ఎకరానికి లక్ష రూపాయల విలువచేసే వివిధ పంటల దిగుబడి రైతుల చేతికి వచ్చేటువంటి పరిస్థితి ఈ చివరిసమయంలో యూరియా బస్తా కోసం పది రోజుల నుండి పదిసార్లు లైన్ లో నిలబడ్డ అస్వస్థకు గురైన భార్య ,పిల్లలతో, చిన్నపిల్లలతో, భుజాన ఎత్తుకొని లైను నిలబడ్డప్పటికీ కూడా యూరియా కరువైంది కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది ముమ్మాటికి విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమైనటువంటి ప్రభుత్వం అనాచిత నిర్ణయాల వల్ల ఈ నష్టం జరిగింది కాబట్టి ప్రతి ఎకరాకు 3 పంటల సంబంధించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలు కూడా ఎర్రబడి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది దిగుబడి 30 నుండి 40 దిగుబడి తగ్గిపోయేటువంటి ప్రమాదం ఉంది పత్తి, వరి, మొక్క జొన్న దిగుబడి , ఈ పంటల మీద ప్రభావం చాలా తీవ్రంగా ఉంది ఒక్క బస్తా యూరియ ఇస్తే లక్ష రూపాయలు రైతు చేతికొచ్చినటువంటి పంట నాశమవుతుందన్నారు. ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని చెప్పి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా నర్సంపేట నియోజకవర్గం లో తీవ్రమైన నిరసనలు ఉంటాయి , కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఏ ముఖం పెట్టుకొని మీరు స్థానిక సంస్థల ఎన్నికలకు వస్తారు, ఎన్నికలకు వచ్చేటువంటి ధైర్యం కూడా కూడా లేదు మీకు తప్పించుకొని తిరుగుతున్నారు దొంగల పారిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలోచనలన్నీ రైతులకు అర్థమవుతున్నాయి

.. కెసిఆర్ గారు ఉన్నప్పుడు ళినీవీళి పట్టాలు ఇచ్చారు, సకాలంలో రైతుబంధు ఇచ్చారు, మంచిగా దిగుబడి వచ్చింది , మద్దతు ధరకు కొనుగోలు చేసి డబ్బులు వేసిండు, అన్ని కోల్పోయి రైతులు బజార్న పడే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ రైతాంగానికి కూడా మేము పిలుపునిస్తున్నామన్నారు. భరోసా ఇస్తున్నాం, మీకు కెసిఆర్ గారు ఉన్నారు మీకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది, తీవ్రమైన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంది, మీరు మనోధైర్యం కోల్పోకుండా పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రతి పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇచ్చేంతవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని, తీవ్రమైన నిరసనలకు సిద్ధంగా ఉండాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట రామ్‌నర్సయ్య, మాజీ ఎంపిటిసి బోడ పూలు, మాజీ సర్పంచ్‌లు పద్మ వెంకన్న, సుమన్, బాలకిషన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 16 నుండి జోనల్ స్థాయి క్రీడాపోటీలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ఎస్‌జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 16 నుండి నిర్వహిస్తున్నటున్న క్రీడల జోనల్ సెక్రటరి వీరగోని స్వప్న తెలిపారు. ఈ పోటీలు చెన్నారావుపేటలోని సిదార్థగురుకుల హైస్కూల్‌లో రెండు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలిబాల్ పోటీలు ఉంటాయన్నారు. క్రీడల గురించి పూర్తి సమాచారం కొరకు ఎలాంటి సందేహాలు ఉన్నా 9493437293 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన సదస్సు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



ప్రాణాంతకమైన కాన్సర్ మహమ్మారిపై మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇస్కాన్ కూకట్‌పల్లి వారి సహకారంతో ఏర్పాటు చేసిన సదస్సులో నిర్వహకులు ఇందుకు సంబంధించిన వాటిపై విద్యార్థులకు వివరించారు. ప్రజల జీవన విధానంలో వస్తున్న మార్పులు, అలాగే విరివిగా ప్లాస్టిక్ వినియోగంతోనే ఈ వ్యాది ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రజలు అవగాహన పెంచుకొని అప్రమత్తం కావాలన్నారు. ముందుగా కళాశాల విద్యార్థులు మహమ్మారిని నివారించేందుకు చైతన్య వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జానకి, ప్రోగ్రాం ఆఫీసర్ సందీప్, ఎన్ఎస్ఎస్ విద్యార్థికోఆర్డినేటర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పాఠశాలలో వన మహోత్సవం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం పిన్నింటి బాలాజీరావు ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో వివిధ రకాలకు చెందిన 20 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కల యొక్క ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకుంటేనే వాటికి సార్థకత ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిళి, కే.మాదవి, రమాదేవి, రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామార్ధ్యన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ బాషా దినోవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బాష అంశాల్లో డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఏక్‌భారత్ శ్రేష్ట భారత్ అంశాల్లో హర్యాన రాష్ట్రం సాంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను వివరించారు. ఆహారపు అలవాట్లు ప్రాంతం విశిష్టత అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సునిత, సంధ్యారాణి, మహేష్, ఐలయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

**పర్వతగిరి సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి 42 శాతం బీసీ రిజర్వేషన్లతో తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపి పార్టీని బీసీలు భూస్థాపితం చేస్తారని రెవ ల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆమోదించకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడం బీసీల పట్ల వివక్షతకు నిదర్శనమని ఏమాత్రం బిజెపి పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని డిమాండ్ చేశారు తక్షణమే 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు రాష్ట్ర జనాభాలో 56 బీసీలు ఉంటే కేవలం 42 శాతం బీసీ రిజర్వేషన్లను తీర్మానించడం అన్యాయమని కనీసం 42 శాతం బి సి రిజర్వేషన్లను అమలు చేస్తారని అనుకుంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని వారు అన్నారు దేశంలో ఆరు శాతం కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రకటించి అగ్రవర్ణ ఆదిపత్యాన్ని మోడీ ప్రభుత్వం చాటుకుంది ఇప్పటికైనా బీసీల పట్ల బిజెపి మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూలు తొమ్మిదిలో చేర్చి తమిళనాడు తరహాలో జనాభా అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు సరైన సమయంలో జరపకపోవడంతో గ్రామాలలో వార్డుల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకపోవడం తో ప్రత్యేక అధికారుల పాలనతో ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడంలేదని వారు అన్నారు ఇప్పటికైనా తక్షణమే స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల బిసి నాయకులు, రావుల కొమురయ్య పాల్గొన్నారు.



# సఖీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**




సఖీ కేంద్రం అందించే సేవలను మహిళలు వినియోగించుకోవాలని సఖి కేంద్రం బాద్యులు తిరుమల హర్షితలు అన్నారు. ఈ మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని ఖాదర్‌పేట జల్లి గ్రామాల్లో శుక్రవారం మహిళల హక్కులు, చట్టాలు, సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో రోజు రోజుకు లైంగిక వేదింపులు పెరుగుతున్నాయన్నారు. అంతేగాక బాల్య వివాహాలు, సాంఘీక దురాచారలు, మోసాలు, పెరుగుతున్నందున వాటిని అరికట్టాలన్నారు. ఆపదలో ఉన్న వారు 181 మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

**దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు. మండలంలోని గిర్నిబావి మన గ్రోమర్ సెంటర్‌కు యూరియా బస్తాలు పంపిణి చేశారు. రైతులు యూరియా బస్తాల కోసం క్యూ పద్దతిలో నిలబడి తీసుకోవాలన్నారు. ఒకేసారి రైతులు రావడంతో స్థానిక ఎస్ఐ రావుల రణదీర్ చర్యలతో క్యూ పద్దతిలో నిల్చోపెట్టి బస్తాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు హనుమంతు, వైజయంతి రాజేష రమేష్, విజయ్‌నాయక్, పోలిసులు, అశోక్, పూర్ణ, సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

కలెక్టర్ సర్క్యూలర్ ప్రకారం జీతాలు చెల్లించాలి
డైలీవేజ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో
నిరవధిక సమ్మె ప్రారంభం.



**వెంకటాపురం,ప్రభాతవార్త** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని వర్కలు నిరవధిక సమ్మె చేపట్టారు .వెంకటాపురం మండలం లో లక్ష్మీ నగరం, చిరుతపల్లి, , ఆశ్రమాల ముందు నిరవధిక సమ్మెను సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మద్దతు ప్రకటించారు.అంతరం మాట్లాడుతూ ఏళ్ల తరబడి పాలక ప్రభుత్వాలు మాటల గారడితో శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు.జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64ను వెంటనే రద్దు చేయాలని వర్కర్ల జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు. పాత పద్దతిలోనే కలెక్టర్ సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని అధికారులను కోరుతున్నారు. ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యమ బాట పట్టారు .గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ సమ్మె చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు .ఈ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపుకు ఆదేశాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని అన్నారు. మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు డైలీ వేజ్ వర్కర్ పోస్టు ఇవ్వాలని 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం మరియు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ , అంత్యక్రియలు ఖర్చు 50000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చారిత్రక మూలాలతోనే సమ్మక్క సారలమ్మల ఆలయ నిర్మాణం

ఆదివాసీల చారిత్రక మూలాలు బొమ్మలతో గుడి నిర్మాణం.
ప్రణాళిక చేసిన పూజారులు, ఆదివాసి ప్రతినిధులు.
మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ చొరవతో గుడి నిర్మాణం.
పూజారులు, ఆదివాసీ సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహణ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** మేడారం ఐటిడిఎ కార్యాలయంలో శుక్రవారం మేడారం జాతర పూజారులు, ఆదివాసి సంఘాల ముఖ్య ప్రతినిధుల సమావేశం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు అధ్యక్షతన జరిగింది. ఆలయ నిర్మాణం యొక్క ఆర్కిటెక్చర్, కోయల చారిత్రక మూలాలు చిత్రలిపి,పడగ,గుడ్డల లిపి 3 నుండి 7 గొట్ల మూలాలపై సుదీర్ఘంగా చర్చించారు.కోయల రాజరిక చరిత్ర ఆనవాళ్ల పై చర్చించిరి. ప్రస్తుతం ప్రభుత్వం నిర్మించే గుడిలో ఏ మతం ప్రభావం ఉండ వద్దని అందుకే మళ్ళీ 1000 సంవత్సరాలు సజీవంగా ఉండేలా కోయల చరిత్ర నిలిచేలా వేల్పు జాతరల చరిత్ర బాహ్య ప్రపంచంకి తెలిసేలా ఆలయం లోన గాని ప్రహరీ నిర్మాణం ఇరువైపుల ఉండాలని తీర్మానించారు. డాలు,గుడ్డ లో ఉన్న పూర్వ చరిత్ర చిత్రలిపిని ఆదివాసి జీవన విధానం గోడలపై నిర్మించాలని తీర్మానించారు ఆలయ ద్వారాలు కూడ పూర్వం కోయ ద్వారాలు ఉన్న విధంగానే నిర్మించే విధంగా ప్రధాన ద్వారం పై 5 గొట్టు సమ్మక్క మూడవ గొట్టు సారలమ్మ పూజారులు సిద్దబోయిన,గోవిందరాజు మూలాలు కోయల గొట్టు గోత్రాల ఏర్పాటు సందర్భాలు ఉంటాయని అన్నారు. పవిత్ర జంతువులు,చెట్లు, పక్షులు,ఉంటాయని అన్నారు. సిద్దబోయిన వారి పూజ విధాన పద్ధతులు ఉంటాయని అన్నారు. అలానే ఇంకా మిగిలిన 8 ద్వారాలలో 5 వ గొట్టు సమ్మక్క 3 వ గొట్టు సారలమ్మ 4 వ గొట్టు పగిడిద్దరాజు,గోవిందరాజు,వడ్డే పూజారి గోత్రం ద్వారాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తూ అందులో ఆ వంశ మూల చరిత్ర వస్తుంది అన్నారు. ఇంకా 3 ద్వారాలు 3,4,5 గొట్ల చరిత్ర తో వస్తాయి అని అన్నారు.పరాయి మత బొమ్మలు మా ఆలయం లో నిర్మించటం మేము ఒప్పుకోమని తీర్మానించారు. పూర్తిగా మేడారం ప్రకృతి జాతర అని జంతువులు చెట్లు పక్షులు ప్రకృతితో ఆదివాసీల సంబంధం మా పూర్వ చరిత్ర లే గుడి పై వచ్చి ప్రపంచంలో ప్రకృతి జాతర గా మా ముందు తరాలకు అందిస్తాం అని సమావేశం తీర్మానం చేసింది అనంతరం గుడిలో పేర్చే బొమ్మలను పెన్ డ్రైవ్ లో వేసి జిల్లా కలెక్టర్ కి పంపినట్లు తెలిపారు.ఈ చర్చలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి.అరుణ్ కుమార్, పూజారులు చందా రఘుపతి,సిద్దబోయిన స్వామి, నర్సింగరావు, అరుణ్, కొక్కెర రమేష్ ,ఏఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల.రవి,ఆదివాసి నేత ముద్దే బోయిన రవి, సమ్మక్క సారలమ్మ పరిశోధన కేంద్రం కోరం లక్ష్మన్ తోపాటు ప్రతినిధులు పాల్గొన్నట్లు మేడారం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల.రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# కటకటాల పాలైన జులాయి

అత్తను గొడ్డలితో నరికిన నిందితుడిని పట్టుకున్న పోలీసులు.



**వెంకటాపురం ప్రభాత వార్త,** వెంకటాపురం మండలం,విజాక్వెపురం గ్రామానికి చెందిన కొండగొర్ల విజయ్(30) తాగుడికి బానిసై, మద్యం తాగడానికి డబ్బుల కోసం తన మేనత్త వద్ద ఉన్న బంగారం కావాలని అనేకమార్లు వేధించి చివరికి కొండగొర్ల ఎల్లమ్మను గొడ్డలితో నరికి చంపిన ఘటన కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఒత్తిడి చేశాడు. గురువారం ఉదయం నిత్యావసర వస్తువులు కొనడానికి ఇప్పగూడెంలోని ఓ నిత్యావసర వస్తువుల దుకాణంలో కొనుగోలు చేయడానికి వెళుతున్న క్రమంలో మద్యం మత్తులో ఉన్న కొండగొర్ల విజయ్ గొడ్డలితో ఎల్లమ్మను(65) నరకడంతో ఘటన స్థలంలోనే ఆమె మృతి చెందిన ఘటనపై మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు విచారణ వేగవంతం చేసిన పోలీసులు శుక్రవారం విజాక్వెపురంలో నిందితుని పట్టుకుని విచారించగా నేరం అంగీకరించాడు. కొండగొర్ల ఎల్లమ్మ హత్యకు ముందు రోజు రాత్రి నిందితుడు కొండ గొర్ల ఎల్లమ్మ సోదరి, సోదరి కుమారుడిపై కూడా పిక్కాసు తో దాడి చేసి పారిపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది.నిందితుడు హత్యకు ఉపయోగించిన గొడ్డలి పంచుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుని జ్యుడీషియల్ రిమాండ్ కి పంపారని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,మోటార్ వెహికిల్ చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకార్మికుల చట్టాల గురించి వివరించారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ పోక్సో చట్టాల గురించి ,ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం గురించి వివరించి, విద్యార్థులు కష్టపడి చదివి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలని మరియు ఉచిత న్యాయం ఎలాపొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజిపి బాలుగు చంద్రయ్య,ప్రధానోపాధ్యాయులు ఇ. సత్యనారాయణ, ఉపాధ్యా యులు ఏ. రామకృష్ణ, ఏ.సంపత్, ఆర్.లక్ష్మణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## బురదమయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో చిన్న వర్షానికే ఆ యొక్క ప్రాంగణం బురదమయంగా మరియు నీరు నిల్వ ఉండి నీటి కుంటలుగా మారిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా కాలేజ్ ప్రాంగణం మొత్తం బురదగా ఉండటం వల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతి గదిలోకి వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే అక్కడ ఒకే ప్రాంగణంలో జూనియర్ కళాశాల,ప్రభుత్వ పాఠశాల అలాగే జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉన్నప్పటికీ ఎవరు కూడా బురదమయమైన ప్రాంగణాన్ని పట్టించుకోవడంలేదని ఆ బురద లో నడుచుకుంటూ వెళ్లడానికి రాళ్లు వేసుకున్నారు. తప్ప దాన్ని పూర్తిగా బురద లేకుండా చేసే ప్రయత్నం ఎవరు చేయడం లేదని అన్నారు. గతంలో విశాలంగా ఉన్న ప్రాంగణంలో కొత్తగా మెడికల్ ల్యాబ్, డిఐఓ ఆఫీస్ నిర్మించడం వల్ల అందులో నుంచి వర్షం నీరు వినియోగం నీరు బయటకు వెళ్లకుండా మొత్తం నీటి కుంటలాగా మారిందని అన్నారు దానివల్ల కళాశాలలో ఉన్న నీటి కుంట లో దోమలు పెరిగి విద్యార్థులకు కుట్టడం వల్ల అనేక మంది జ్వరాల బారిన పడి అనారోగ్యం వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కళాశాల ఆవరణలో ఉన్న నీటిని బయటకు వెళ్లే విధంగా కాలువలు గాని పైప్ లైన్ గాని నిర్మించి నీటి కుంటలు బురదమయం లేకుండా చేయాలని పత్రిక ప్రకటన ద్వారా కోరారు లేనియెడల విద్యార్థులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఈనెల 14న దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక

దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ : రాసమల్ల శివాజీ



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రావణాసుర వాద కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా శుక్రవారం రోజున ధర్మ జాగరణ సమితి అధ్యక్షులు గండ్రకోట కుమార్ రసమల్ల శివాజీని నియమించారు. అనంతరం ఉత్సవ కమిటీ కన్వీనర్ రాసమల్ల శివాజీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గత 24 సంవత్సరాలుగా దసరా ఉత్సవాలు ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 2 వ తేదీన జరిగే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందూ ధార్మిక, సామాజిక కార్యక్రమమైన రావణాసుర వద కార్యక్రమానికి నిర్వహణకు పూర్తి కార్యవర్గాన్ని ఈనెల 14 వ తేదీ ఆదివారం రోజున ములుగు పట్టణంలోని బొడ్రాయి వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. చెడుపై మంచి సాధించిన రోజుగా పరిగణించే దసరా ఉత్సవాన్ని హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేయడానికి నూతన కమిటీలో కార్యకర్తలుగా పని చేయడానికి యువకులు, ఔత్సాహికులు, పౌరులు ముందుకు రావాలని కోరారు. దసరా ఉత్సవం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు పాల్గొని కార్యవర్గంతో పాటు ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవములో ఓ కొత్త తెంపును తీసుకొస్తున్న కార్యవర్గం ఈ దసరా ఉత్సవం సందర్భంగా రావణాసుర వాద కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# మండలంలో కోతుల బెడద

### సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు

**వెంకటాపురం,ప్రభాతవార్త** మండల కేంద్రంలోని కోతుల సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు అధికారులను కోరారు. శుక్రవారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ అధికారులకు మెమోరాండం అందజేశారు.మండల కేంద్రంలో కోతుల సమస్యతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారని అధికారులకు వివరించారు.గత మూడు సంవత్సరాల నుండి కోతుల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నారు. కోతుల సమస్యతో ప్రజలు నిత్యవసరాలకు బయటకు రావాలంటే భయపడుతున్నారని ఫారెస్ట్ అధికారులకు గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న స్పందన కరువైందన్నారు.ఫారెస్ట్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చొరవ చూపలేదని ఆరోపించారు .ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ప్రతి ఇల్లు కోతుల సమస్యతో నిండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో ఇంట్లో నిత్య అవసర వస్తువులకు రక్షణ లేకుండా పోయిందని అధికారులు సమస్య పరిష్క



రించాలన్నారు. వేరే ప్రాంతాల నుండి కోతులను తీసుకొచ్చి మండల కేంద్రంలోని గ్రామ శివారులలో వదిలి వేయడం ద్వారా వందలాది కోతులు ఊర్లో స్వైర విహారం చేస్తున్నాయన్నారు. ఇంటి పెరట్లో కూరగాయలను సాగుచేసుకునే పరిస్థితి కోతుల బెడదతో లేకుండా పోయినదని ఆందోళన వెళ్ళబుచ్చారు .ఆ సాగు పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరసింహా చారి, కోగిల మాణిక్యం, నాగేశ్వరరావు కురసం, మల్లయ్య ,మిడియం నగేష్ ,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల నుండి పంటలను ప్రజలను రక్షించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివా



**గోవిందరావుపేట : ప్రభాత వార్త** కోతుల నుండి పంటలను, ప్రజలను రక్షి ంచాలని, శుక్రవారం పసర సిపిఎం పార్టీ ఆఫీస్ నుండి 163 వ జాతీయ రహదారి చౌరస్తా మీదిగా ర్యాలీ నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయం లో కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాంబశివ మాట్లాడుతూ, గ్రామంలో రోజు రోజు కి కోతుల సమస్య తీవ్రమవుతుందని, వాటి వలన గ్రామంలో ప్రజలు రహదారి వెంట నడిచే పరిస్థితి లేదని,కోతులు వీరంగం సృష్టిస్తున్నాయని పగలు, రాత్రి తేడా లేకుండా ఇళ్లలోకి జొర బడుతున్నాయని అందువల్ల ప్రజలు నిత్యం భయం తో ఉంటున్నారని ఆయన అన్నారు. పసిపిల్లల నుండి వృద్ధుల వరకు ఆడ, మగా తేడా లేకుండా అందరూ కోతుల దాడికి గురవుతుందటం కోతుల యొక్క ప్రమాద తీవ్రతను తెలుజేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం, గ్రామపంచాయితీ మరియు ఫారెస్ట్ డిపార్టుమెంటు ను సమన్వయ పరిచి కోతుల బెడద నుండి ప్రజలను కాపడాలని ఆయన సూచించారు. అలాగే రైతులు కూడా కోతుల వలన అనేక కష్టాలు పడుతూ వాటి నుండి పంటలను కాపాడుకోవడానికి పొద్దాంతా చేలల్లో కాపలా ఉంటున్నారు, దీనివలన రైతులు ఇతరపనులు చేసుకోవడానికి వీలులేకుండా ఉందని అందువల్ల రైతులు చాలా పనులకు దూరం కావలసి ఉండటం బాధాకరం అని ఆయన వాపోయారు. ప్రస్తుతం కోతులకు మనుషులకు మధ్య సంఘర్షణ మొదలైందని ఈ తరుణంలో కోతుల నుండి తనను తాను కాపాడుకోవడానికి ప్రజలు ఆత్మరక్షణ ధోరణికి పాల్పడటం కొంత దురుదృష్ట కరమే అయినా అది ప్రజలకు ఆ అవసరాన్ని సృష్టించ్చిందని ఆయన అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం ప్రజల బాధలను అర్థం చేసుకుని, కోతుల సమస్య తీవ్రతను గుర్తించి కోతుల నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటలు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పొడిళ్ల చిట్టిబాబు, గొందిరాజేష్, తీగల ఆగిరెడ్డి, కడారి నాగరాజు, అంబాలా మురళి,పురుషోత్తం రెడ్డి. సప్పిడి ఆదిరెడ్డి బుర్రశీను, జిట్టబోయిన రమేష్, పల్లపు రాజు, సూర్యనారాయణ గొర్ల శ్రీను , కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, ఎర్ర ధనమ్మ పాయం శారద సులోచన మంచాల కవిత, పిట్టల అరుణ్, జీవన్, లక్ష్మనరావు సిరాజ్, వజ్రమ్మ ఐలయ్యా రాములమ్మ బ్రహ్మాచారి అచ్చమ్మ, ముత్తమ్మతో పాటు మరియు 350 మంది ఇందులో పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్ వర్కర్స్ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 12 :** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల కు పర్మినెంట్ చేయాలని. జీవో నెంబర్ 64 ను నిలిపివేయాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసీగా ఏర్పడి తలపెట్టిన నిరవధిక సమ్మెను శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ ముఖ్యఅతిథిగా హాజరై సమ్మెను ప్రారంభిస్తూ మాట్లాడుతూ. గిరిజన ఆశ్రమ పాఠశాలలు. హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల ను. కాంటిన్జెన్సీ. పార్ట్ టైం వర్కర్లకు గత మూడు సంవత్సరాలకు పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తూ ఇప్పుడు 2021 జూన్ 15 న బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇవ్వడం ఫలితంగా వేతనాలు పెద్ద ఎత్తున తగ్గే అవకాశం ఉందని ,రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు. పెట్రోల్. డిజిల్ ధరలు తగ్గుతున్నాయా? పెరుగుతున్నాయా? ఈ ప్రభుత్వ ప్రతినిధులు ఈ రాష్ట్రంలో ఉంటున్నారా ఇతర దేశాల్లో ఉండి పరిపాలన కొనసాగిస్తున్నారా అర్థం కావడం లేదని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశాడు. ఒకవైపు ప్రతిదీ రోజు రోజుకు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేది పోయి, రావలసిన బెనిఫిట్స్ కల్పించేది పోయి వేతనాల్లో కోతలు పెడతామని గత ప్రభుత్వం తీసుకొచ్చిన



జీవో లు అమలు చేయాలనుకోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జీవో నెంబర్ 64 రద్దుచేసి గతంలో లా గ కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని. 2014 లో నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 212 ను అమలుపరచాలని. ప్రభుత్వం తార్చర్యం చేయకుండా వెంటనే స్పందించి డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో డైలీ వేజ్ వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని దావుద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ నాయకులు కొప్పుల కమల. సిహెచ్ సమ్మక్క. జి సంతోషా. పి లక్షి ్మ. జి సత్యం లతోపాటు మూడు హాస్టల్లోనీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఫ్లడ్ కెనాల్ ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**ప్రభాతవార్త వాజేడు** పాలెం వాగు ఫ్లడ్ కెనాల్ ను శుక్రవారం కాంగ్రెస్ నేతలు వాజేడు మండలం లోని ఆరుగుంటపల్లి వద్ద పరిశీలించారు. వెంకటాపురం మండలం పాలెం వాగు కెనాల్ ను వాజేడు మండలం లోని అరుగుంటపల్లి వద్ద కొత్తచెరువు కి మళ్లీస్తే మూడు గ్రామాల గిరిజన రైతులకు సుమారు 1000 ఎకరాల సాగుకు నీరు అందుతుందని నేతలు అన్నారు. దీనికి ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించడానికి భద్రాచలం ఎమ్మెల్యే దృష్టికి నేతలు తీసుకెళ్లన్నట్లుగా తెలిపారు. మూడు గిరిజన గ్రామాల రైతులకు ఈ కెనాల్ ద్వారా నీళ్లు వస్తే రైతుల పంటలకు నష్టం కలగకుండా కాపాడవచ్చు అని నేతలు స్పష్టం చేశారు. అధికారులు దీనిపై దృష్టి సారిస్తే తక్కువ మొత్తంతోఎక్కువమంది రైతులకు సాగు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, శ్రీరాముల రమేష్, పశువుల లక్ష్మణ్, చిట్టెం గాంధీ,,కోరం నర్సయ్యా, తుమ్మ చందర్రావు,తుమ్మ వేణు,చింత శ్రీరాములు తదితరులు ఉన్నారు



# ఏటూర్‌నాగారం వార్త

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### సీఐ శ్రీనివాస్



**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 12:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మిత మవుతుందని సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలక్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పాఠశాలల క్రీడలను శుక్రవారం సిఐ శ్రీనివాస్ ఎంఈఓ మల్లయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఖో ఖో,కబడ్డీ క్రీడలు విద్యార్థులు 200 మంది అండర్ 14, అండర్ 17 ,విభాగాలలో బాలికలు, బాలురు సెలక్షన్ కోసంపోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలోపాఠశాల హెడ్ మాస్టర్ వాసం సాంబాశివరావు , క్రీడల సెక్రటరీ సి హెచ్ రమేష్, పి డి లు మున్వర్, పద్మశ్రీ, రవి, స్వరూప, పృద్వి, గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ శ్రావణ్ కు జాతీయ అవార్డు

### మహాకుంభ్ 2025 కేటగిరీలో మొదటి బహుమతి

### తెలంగాణ ఫోటోగ్రాఫర్ల గర్వకారణం: తడండ్ల శ్రావణ్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ఫోటోగ్రఫీ రంగంలో తెలంగాణ గర్వకారణంగా నిలుస్తూ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పకు చెందిన ప్రతిభావంతుడు తడండ్ల శ్రావణ్ మరోమారు జాతీయ అవార్డు గెలిచి ఘనవిజయం సాధించారు. దేశవ్యాప్తంగా ఫోటోగ్రఫీ కళను ప్రోత్సహించడానికి, యువ ప్రతిభను వెలికితీసేందుకు సిజిపిటిఐఏ గత రెండు దశాబ్దాలుగా ప్రతీ ఏటా విజయవంతంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ ఫోటో వీడియో ట్రేడ్ ఫెయిర్ వారు ఈ సంవత్సరం గుజరాత్ గాంధీనగర్ లో మహాత్మా మందిర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఫోటో పోటీల్లో శ్రావణ్ తన ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో ప్రత్యేకంగా నిర్వహించిన "మహాకుంభ్ 2025" కేటగిరీలో దేశవ్యాప్తంగా వందలాది మంది ఫోటోగ్రాఫర్లు తీసిన అపూర్వ క్షణాల ఛాయాచిత్రాలు ఎంపికయ్యాయి. అయితే వాటిలో శ్రావణ్ తీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి జ్యూరీని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫలితంగా ఆయన జాతీయ స్థాయి ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ అవార్డును శుక్రవారం రోజున గాంధీనగర్ వేదికపై ఘనంగా ప్రధానం చేయగా, ఆ వేడుకలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఫోటోగ్రాఫర్లు, నిపుణులు, జాతీయ మీడియా శ్రావణ్ విజయాన్ని అభినందించారు.ఫోటోగ్రఫీని కేవలం హాబీగా కాకుండా కళాత్మక భావనల ప్రతిబింబంగా మలచడంలో శ్రావణ్ చూపిన కృషి, దృక్పథం విశేషమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ, జాతీయస్థాయిలోనూ ఇప్పటివరకు 50కి పైగా అవార్డులు అందుకున్న శ్రావణ్ విజయాన్ని సహచర ఫోటోగ్రాఫర్లు, తెలంగాణ ఫోటోగ్రాఫర్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. నా కృషికి, ప్రతిభకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం సంతోషకరమని, ఈ అవార్డు తెలంగాణకు మాత్రమే కాకుండా దేశంలోని అన్ని ఫోటోగ్రఫీ అభిమానులకు అంకితం చేస్తున్నానని శ్రావణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఫోటోగ్రఫీ రంగంలో మరిన్ని ప్రతిభావంతులు ముందుకు రావడానికి శ్రావణ్ విజయం ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి పోటీలు, నైపుణ్యాభివృద్ధి శిబిరాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.



## మెడికవర్ హాస్పిటల్ లో ఆధునిక రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రాజేందర్ రెడ్డి ప్రభాతవార్త సుబేదారి

:మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్‌ను హనుమకొండ వెస్ట్ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ గారు ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధునిక సౌకర్యాలు వరంగల్‌లో అందుబాటులో ఉండటం వల్ల, ఇకపై పేషెంట్లు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన రిహాబిలిటేషన్ సేవలు పొందగలరని పేర్కొన్నారు.ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పేషెంట్లను పరామర్శించి, మెడికవర్ వైద్యులు అందిస్తున్న అంకితభావ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ సెంటర్ హెడ్ శ్రీమతి నమ్రత మాట్లాడుతూ, వరంగల్ ప్రజలకు ప్రపంచ స్థాయి రిహాబిలిటేషన్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని



చెప్పారు.డాక్టర్ షఫీ (కార్డియాలజిస్ట్), డాక్టర్ కస్తూరి ప్రమీల (గైనకాలజిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) లు మాట్లాడుతూ, సెంటర్‌లో లభ్యమయ్యే ఆధునిక ఫిజియోథెరపీ, కార్డియాక్ కేర్, న్యూరో కేర్, పోస్ట్ సర్జికల్ కేర్ వంటి సౌకర్యాల వివరాలు తెలిపారు.

హోం హెల్త్‌కేర్ సేవల ప్రారంభం:అదనంగా, మెడికవర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హోం హెల్త్‌కేర్ సేవలను కూడా ప్రారంభించింది. దీని ద్వారా పేషెంట్లు తమ ఇళ్లలోనే ల్యాబ్ సేవలు, ఫిజియోథెరపీ, నర్సింగ్, డాక్టర్ కన్సల్టేషన్‌లను పొందవచ్చు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సెప్టెంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

:గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున... నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అందరి అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు.563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ సీల్డ్ కవర్లో



పేర్కొందని తెలిపారు.ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు,తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు...! దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో పబ్లిక్ కమిషన్ చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. 2 హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్... ఆ రోజు సమైక్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని నాడు పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగింది... నేడు పోరాడుతున్నాం అని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచికి మరియు సుప్రీంకోర్టు కి వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## హన్మకొండ హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

సెప్టెంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 జరిగిన జరిగిన హత్య కేసులో నిందితుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల ప్రాంతానికి చెందిన పాలత్య రమేష్ కు జీవిత ఖైదు తో పాటు వేయి రూపాయల జరిమానా ను విధిస్తూ వరంగల్ అడిషనల్ డిస్ట్రిక్ మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి బి. అపర్ణ దేవి శుక్రవారం తీర్పు నిచ్చారు. వివరాల్లోకి వెళితే శిక్షకు గురైన నిందితుడు రమేష్, మృతుడు యంజాల శివ ఇరువురు స్నేహితులు కావడంతో పాటు ఇరువురు కలసి చిల్లర దొంగతనాలకు పాల్పడంతో పాటు, రోజువారి కూలీ పనులు చేయగా వచ్చే డబ్బును ఇరువురు సమానం పంచుకొనేవారు. ఇదే సమయం లో వీరి ఇరువురి మధ్య తరుచుగా గొడవలు జరిగేవి. 2023 సెప్టెంబర్ 11 తారీఖున నిందితుడికి మృతుడి మరోమారు గొడవలు జరగడంతో ఎలాగైనా మృతుడు శివ చంపాలనుకున్న నిందితుడు అదే రోజు రాత్రి అశోక జంక్షన్ లోని యూనియన్ బ్యాంక్ భవనం పై మృతుడు శివను నిందితుడు రమేష్ కర్రతో తీవ్రంగా కొట్టి భవనం పై నుండి తోసి నిందితుడు శివను దారుణం హత్య చేసాడు. ఈ సంఘటనలో కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టి కచ్చితమైన సాక్ష్యాదారాలు, చార్జిషీటు తో పాటు సాక్షులను సరైన సమయంలో కోర్టులు హాజరుపరచడంతో నిందితుడికి జీవితఖైదు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి హన్మకొండ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ మల్లారెడ్డి, కోర్టు లైసన్ అధికారులు ఏ. ఎస్. ఐ పరమేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ కుమార్ స్వామి, కోర్టు కానిస్టేబుల్ సుభాష్, ప్రాసెస్ డ్యూటీ హోం. గార్డ్ మక్బూల్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు

..జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్..







హసన్ పర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త.

సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు ఉన్నప్పటికీ తెలివి ఎవరి సొత్తు కాదని, చదువుకునే జిజ్ఞాస ఉంటే పేదరికం అడ్డుకాబోదని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసుకున్న లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియంలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు, పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో ప్రిన్సిపల్ సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ఆమె మాట్లాడారు .ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐపీఎస్ సాధించిన రూపేష్ తాను చదువుకున్న పాఠశాలను దత్తత తీసుకొని తన స్నేహితులతో మహర్షి ఫౌండేషన్ ను స్థాపించి దాతల సహకారంతో 42 లక్షల రూపాయలను వెచ్చించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. సమాజంలో ప్రతి విద్యార్థిని విద్యార్థులను ఉన్నతంగా నిలబెట్టేది చదివే అని, ఆ చదువు పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రూపేష్ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు సరిపడే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రతి విద్యార్థి ఆ పుస్తకాలను వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని ఆమె సూచించారు. హసన్ పర్తి పాఠశాల, కళాశాలను జిల్లాలోనే ఆదర్శ విద్యాలయాలుగా తీర్చిదిద్దుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఐపిఎస్ రూపేష్: మాట్లాడుతూ పేదరికంతో చదువుకు ఎవ్వరు దూరం కాకూడదని, కృషి, నిబద్ధత, పట్టుదల ఉంటే ప్రతి ఒకరిని విజయం ముద్దాడుతోందని అన్నాడు. ఇండస్ట్ర లిస్ట్ ల సహకారంతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఈ అభివృద్ధి సాధ్యమైందని , ఇందుకు సహకరించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ , బ్రో చిప్ టెక్నాలజీస్ హైదరాబాద్, స్వాన్ టర్బైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం స్వాన్ టర్బైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ అరుణ దంపతులు ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 60 వేల రూపాయలు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహర్షి ఫౌండేషన్ సభ్యులు చెన్నూరి రవి , తిరుపతి ,బ్లూ చిప్ టెక్నాలజీస్ సీఈవో ఉదయ్ ,డి ఐ ఓ గోపాల్, తహసిల్దార్ చల్ల ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ ఎం లు సుమాదేవి, విజయలక్ష్మి , కార్పొరేటర్ శివకుమార్, కనపర్తి కిరణ్, పింగిలి వెంకట్ రెడ్డి, తిరుపతి, వెంకట స్వామి, ఎల్లాపూర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బాలర పాఠశాలలో వనమహోత్సవం

సెప్టెంబర్12 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)



కాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆవరణంలో పూర్వ విద్యార్థి పర్యావరణ ఉద్య మకారుడు ప్రకాష్,పాఠశాల హెచ్.ఎం సహకారంలో వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ, వై వి.గణేష్,కాళోజీ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగిళ్ళ రామశాస్త్రి ప్రముఖ నవల రచయిత.అంపాశయ్య నవీన్ పాల్గొన్నారు. వై వి.గణేష్,మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించుకో నీరు పోసి సంరక్షించుకోవడం అంతకన్న ముఖ్యం అన్నారు. అంపాశయ్య నవీన్ మాట్లాడుతూ రోజు రోజుకు అడవుల శాతం తరుగుతుంది. మొక్కలు వాటి ఆడవుల శాతన్ని పెంచాల్సిన బాధ్యత మన పై ఉంది అన్నారు..ఆర్డిడి,ఓఎస్ఓ పురుషోత్తమం. మొక్కలు నాటే విధ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఉద్యన వన శాఖ అధికారి రమేష్,ఎంఈఓ మనోజ్ కుమార్,ప్రైమరీ పాఠశాల హెచ్ఎం.శ్రీను,ఎస్.ప్రశాంత్, అశ్విని,నాగరాజు,నర్సయ్య,వెంకటరమణ తదితరులు పాల్గొనారు.

## విహారయాత్రకు వరంగల్ 2 డిపో నుండి స్పెషల్ బస్సు

వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్

సెప్టెంబర్ 12, ప్రభాత వార్త,



హన్మకొండ టౌన్ :తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాల ప్రకారం విహార యాత్ర ప్రయాణికుల కోసం వరంగల్ 2 డిపో నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజ్ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా ది. 20 09 2025 శనివారం రామప్ప, మల్లూరు, బోగత జలపాతం, మేడారం తదితర ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ బస్సు ద్వారా హన్మకొండ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు హనుమకొండ చేరుకుంటుందని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్కరికి సందర్శనకు 600 రూపాయలు, అలాగే హాఫ్ టికెట్ 400 రూపాయలుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. యాత్రకు వెళ్ళే ప్రయాణికులు తమ తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఒకరోజు ఆనందంగా గడపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీటు రిజర్వేషన్ కొరకు 9959226048, 98668 32734 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవలసిందిగా వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్, సెలక్షన్

ప్రభాతవార్త సుబేదారి:సెప్టెంబర్

14 9 2025 ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ (మాణిక్య పూర్) గ్రామపంచాయతీ గ్రౌండ్ లో ఈ టోర్నమెంట్ సెలెక్షన్స్ జరుపబడును. హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి జోన్ సెక్రెటరీ సునీల్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించబడును. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 16సంవత్సరాలలోపు బాలబాలికలు 55 కిలోలు, సంవత్సరాల వయసు 30112009 లోపు ఉండవలెను. ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారు. ఈ టోర్నమెంట్, సెలక్షన్ కి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వివిధ జోన్ల అధ్యక్ష కార్యదర్శులకు ,పి ఈ టి మరియు పీడీలు, అఫీషియల్స్ అందరూ పాల్గొనాలని ఓ ప్రకటనలో అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి తెలిపారు

# విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవం

## ఘనంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో స్వీకారోత్సవం

వరంగల్ క్రైం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవ వేడుకలు శుక్రవారం ఎంతో అద్భుతంగా, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) డిపార్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ కు చెందిన ప్రొఫెసర్ హర్నాత్ దివి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. కృషితో ఉన్నత లక్ష్యాలను సాధించి, భవిష్యత్తులో సమాజానికి దోహదపడే విధంగా ముందుకు సాగాలిని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగానికి చెందిన డా.జీ. పద్మజ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి, వివిధ విభాగాలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సరిత రెడ్డి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో సాధించిన విజయాలను గుర్తుచేసి అభినందించారు. ఈ సందర్భంగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి) విద్యార్థులు కవాతు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం, పాఠశాలలో ఎన్నికైన హెడ్ బాయ్ వివేక్, హెడ్ గర్ల్ వర్షిత రెడ్డి, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు వంటి విద్యార్థి ప్రతినిధులకు బ్యాడ్జీలు ప్రధానం చేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.




## ఆర్ట్స్ కళాశాలలో 15, 16తేదీలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్..!

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :




హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ, బిఎ (ఆనర్స్) మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కోసం ఈనె 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్‌కు వచ్చే విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టిసి) టెన్త్ మేమో, ఇంటర్మీడియట్ మేమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్లు ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీని కూడా వెంట తీసుకొని రావాలని, అదేవిధంగా స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు వెనువెంటనే సంబంధిత కోర్సు ఫీజును చెల్లించాలన్నారు. స్పాట్ స్పాట్ అడ్మిషన్‌లో సీటు పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల వరకు అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు.

## ఇంటర్ కాలేజ్ కబడ్డీ విజేత ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కాలేజ్

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 12 ప్రభాతవార్త :



ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ ఫైనల్స్‌లో ఖమ్మం ఎన్.ఆర్.బి.జి.ఎన్.ఆర్. కాలేజీ విజయం ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ పోటీలో ఖమ్మం, ఎన్.ఆర్.బి.జి.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ జట్టు ఘనవిజయం సాధించింది. హనమకొండకు చెందిన వాగ్దేవి కాలేజీ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత పోటీలో కేవలం రెండు పాయింట్ల తేడాతో, ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. ఈఫైనల్ మ్యాచ్ శుక్రవారం విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ నేతృత్వంలో నిర్వహించారు. మ్యాచ్‌లో ఖమ్మం జట్టు 28 పాయింట్లు, వాగ్దేవి జట్టు 26పాయింట్లు సాధించాయి. విజేత జట్టుకు మొదటి బహుమతి రన్నరప్ జట్టుకు రెండవ బహుమతి లను స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్‌లు ప్రధానం చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమారస్వామి, తదితరులు జత్య, కిరణ్ గౌడ్, సోమన్న, పాషా, పల్లవి, సుమన్, బుచ్చన్న, అన్వేష్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో జాతీయ హిందీ దినోత్సవ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 12 ప్రభాతవార్త :



జాతీయ హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని హిందీవిభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ హిందీ దివస్ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం హిందీవిభాగం పూర్వ ఆచార్యులు సంజీవ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందీ భాషను ఆరువేల మిలియన్ ప్రజలు మాట్లాడుతున్నారని, ఇది ప్రపంచ భాషగా ఎక్కువగా గుర్తింపు పొందిందని, భాష ఒక ప్రాంతం, ఒకవ్యక్తి మధ్య అవినాభావ సంబంధాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. భాషను నేర్చుకోవడానికి నిరంతర అధ్యయనం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ భారత దేశంలో 60శాతం మంది ప్రజలు మాట్లాడే భాష హిందీ అని కాబట్టి ఇది రాజభాషగా కొనసాగుతుందన్నారు. హిందీ భాష కంటే సంస్కృతం పట్ల విద్యార్థులు ఎక్కువగా మక్కువ చూపుతున్నప్పటికీ అధికార భాషగా సంస్కృతాన్ని ఎక్కడ వాడడంలేదని కాబట్టి హిందీ భాష ప్రతిఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో హిందీవిభాగం అధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, అధ్యాపకురాలు డాక్టర్ పరహా ఫాతిమా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ సుధాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులర్పించిన శ్రీధర్‌బాబు

మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు ముక్కెర రాజమల్లు సోదరి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. కాగా మహాముత్తారం పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు విషయం తెలుసుకొని పార్థీవ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడంతో పాటు మనోధైర్యంగా ఉండాలని ఓదర్యారు. పరామర్శలో మంత్రి శ్రీధర్‌బాబు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## హోంగార్డుకు చేయూతగా సహోద్యోగులు

### ఆర్థికంగా సహాయం చేసిన తోటి ఉద్యోగ మిత్రులు

వరంగల్ క్రైం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



హన్మకొండ ట్రాఫిక్ విభాగంలో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గత కొన్ని రోజులుగా స్థానిక హాస్పటల్ నందు చికిత్స పొంది మరణించడంతో పాటు వైద్య ఖర్చు అధికమవడంతో హోంగార్డ్ శ్రీనివాస్ ఆర్థికంగా భారం పడింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీత రెడ్డి పిలుపు మేరకు ట్రాఫిక్ సిబ్బంది తమ వంతు సహకారంగా జమచేసిన 72వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ పత్రాలను ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అదించిన ట్రాఫిక్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి, ఎస్.ఐలు కొమురెల్లి, ఫసిద్దీన్, విజయ్ కుమార్ తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్కెట్లో కి కస్టర్డ్ అప్పీల్.నోరూరించే శితఫలల్.జోరుగా అమ్మకాలు

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రములో మార్కెట్లోకి శితాఫలలు రాగానే కస్టమర్ లు జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి ఈ ఫలాలు భీమదేవర పల్లి. వేలరు మండలముతో పాటు హుస్నాబాద్ నియోజక వర్గంలోని అక్కన్నపేట్ కోహెడ చిగురు మామిడి తదితర మండల ల నుండి సహజంగా లభించే శితఫలాలు అడవి ప్రాంతలలో గట్లు గుట్టల నుండి సేకరించి అప్పుడే పండిన పళ్లను ఒక భుట్ట 400నుండి 300వరకు అమ్ముతున్నట్లు కొనుగోలు దారులు తెలుపుతున్నారు సహజంగా దొరికే ఈ శితఫలలు మూత్రపిండాల పనితీరు తో పాటు షుగర్ లివర్ సంబంధించిన వ్యాధుల నివారణకు దోహదపడతాయని కొనుగోలు దారులు తెలుపుతున్నారు.

## అట్టహాసం గా ప్రారంభమైన కేరళ అర్బన్ కాన్ క్లేవ్

### కేరళ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న నగర మేయర్

వరంగల్ ప్రతినిధి, 12 సెప్టెంబర్ , ప్రభాత వార్త



కేరళ అర్బన్ పాలసీ 202550 లో భాగం గా "ఆకాంక్షి ంచే నగరాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలి సారి అర్బన్ కాన్ క్లేవ్ 2025 పేరు తో ఏర్పాటు చేసిన సదస్సు శుక్రవారం కొచ్చి లోని బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో అట్టహాసం గా ప్రారంభమైంది. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కేరళ రాష్ట్ర పరిశ్రమలు న్యాయశాఖ మంత్రి రాజీవ్, కేరళ స్థానిక సుపరిపాలన సంస్థలు, ఎక్సైజ్ శాఖ మంత్రి రాజేష్, కేరళ ఆర్థిక శాఖ మంత్రి కే. ఎన్.బాలగోపాల్ లతో కలిసి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొన్నారు. సదస్సు రెండవ రోజు శనివారం నాడు నిర్వహించే కార్యక్రమం లో మేయర్ నగరం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు.

# పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తి విద్యార్థుల్లో కలిగించాలి

- ఆట పాటలతో విద్యాబోధన జరగాలి
- జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాఠశాలను అందమైన బొమ్మలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తిని కలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులు, మండలఅధికారులతో పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ తరగతులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ క్లాస్ చదువుతున్న విద్యార్థులను పరిశీలిస్తూ, విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని పరిశీలించి పిల్లలకు ఆకర్షణీయంగా ఉండే బొమ్మలను పెయింటింగ్ చేయాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు. క్లాస్‌రూమ్‌లో గోడలకు డోర్స్‌కి, కిటికీలకు, వరండాలో ఆకర్షణీయమైన కలర్స్ వేయాలని,



అలాగే తెలుగు, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ సంబంధించిన అంశాలను పెయింటింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని ఇతర తరగతి గదులను పరిశీలించి పాఠశాల చాలా ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ను అభినందించారు. పాఠశాల గ్రంథాలయంను సందర్శించి గ్రంథాలయంలో వివిధ పుస్తకాలను చదువుతున్న విద్యార్థులతో పాటు కొద్దిసేపు కూర్చొని వారు చదువుతున్న పుస్తకాలను, వాటిలోని అంశాల గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని పిలిచి గ్రంథాలయ పుస్తకాన్ని చదవమని ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందర్నీ అభినందించారు. పక్కనే ఉన్న భవిత సెంటర్‌ను సందర్శించి విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరిశీలించి వారికి సంబంధించిన అవసరాలను తెలుసుకున్నారు. అలాగే భవిత సెంటర్లో కూడా పిల్లలకు ఆకర్షణీయంగా ఉండడానికి రకరకాల పెయింటింగ్స్ వేయమని భవితకేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఆ పెయింటింగ్ ఏజెన్సీ వారిని ఆదేశించారు. అదే మండలంలోని ఎస్ఎల్ఎన్ ఈవెంట్ మేనేజ్మెంట్, శృతివనం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, డిపిఓ స్వరూప, ఎ.ఎం.ఓ. శ్రీనివాస్, ఎం.ఈ.ఓ. నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్‌ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్‌కుమార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సేవలను మూడు సంవత్సరముల పాటు అందిస్తూ నమోదైన ఎన్జీవోల నుండి మాత్రమే తెలంగాణ సాంఘిక సంక్షేమ నిధి ఆర్థిక సహాయం పొందడం కోసం దరఖాస్తులను అందించాలన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈనెల22 తేదీ నాటికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మమత బాయిని శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని, అర్హులైన వారికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, దిడిగ రమేష్, గోలి బుచ్చిరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొన్నె గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధిరాములు, ఉప్పలయ, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సేవా కార్యక్రమ కార్యాచరణ సమావేశం

తరిగొప్పుల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక భక్త మార్కండేయ స్వామి దేవస్థానం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ముందస్తు సేవాపక్ష కార్యాచరణ కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాపక్షం జిల్లా కో కన్వీనర్ ఈర్ల నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వరకు పక్షంరోజుల పాటు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రాలు, గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని దానిని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంలో యూరియా లభించక ప్రజలు అవస్థలు పడుతున్నారని, గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని, ఈకాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని, ప్రజలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం అని మండిపడ్డారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాంబ్రహ్మాచారి, కొన్నె రాజు, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవత్ రాజునాయక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, బూత్ అధ్యక్షుడు జీల సతీష్ యాదవ్ , అనిల్ నాయక్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు సన్మానం

నర్మెట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : బొమ్మకూర్ అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఉమా, హిమబిందు, నాగమణిలను స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మెరుగు రామరాజు, ఉపాధ్యాయుడు అంకం రాజ కిరణ్, కార్యదర్శి ఏదునూరి సుజాత చిన్నారులలో విద్యపట్ల ఆసక్తి కలిగించడం ప్రాథమిక నైపుణ్యతలను పెంపొందించడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివాస్

మరిపెడ, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ భారతదేశ రాజభాష అయిన హిందీని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దివాస్‌ను జరుపుకుంటున్నట్లు తెలిపారు. హిందీ దివాస్‌ను పురస్కరించుకొని పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సురేష్, అనిత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు హిందీ భాష ప్రాధాన్యతపై ఉపన్యాసాలు, కవిత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. రామ్మోహన్, నెహ్రు, సుధ, భువనేశ్వరి, పద్మ, శంకర్, సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్

బయ్యారం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికై శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సిపి.రాధాకృష్ణన్‌కు బిజెపి పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. రాధాకృష్ణన్ తన 16వ ఏట నుండే ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్‌లలో పనిచేసి 1998-99 లో కోయంబత్తూర్ నుండి బిజెపి తరుపున ఎంపిగా పోటీచేసి గెలుపొందారన్నారు. 2023లో జార్ఖండ్ గవర్నర్‌గా, 2024లో తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన రాధాకృష్ణన్‌ను ఎన్డిఏ కూటమి అభ్యర్థిగా బిజెపి ప్రకటించడం సంతోషకరం అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో రాధాకృష్ణన్ గెలుపొందడం ఆనందదాయకం అన్నారు.

## కూతురు కనిపించడంలేదని తల్లి పిర్యాదు

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త: మండలంలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన ఎద్దు హర్షిత 19సంవత్సరాలు కనిపించడం లేదంటూ తన తల్లి ఎద్దు నీరజ శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది. ఈ నెల 10నుండి కనిపించడం లేదని, ఎక్కడ వెతికినా ఆచూకి లేదని ఆమె తెలిపారు. ఆమె పిర్యాదు మేరకు ఎస్సై షేక్ రియాజ్‌పాషా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.



## ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి

బచ్చన్నపేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : సిపిఎం అఖిలభారత మాజీ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పుట్టినప్పటినుంచి చనిపోయేంతవరకు నిబద్ధతగల కమ్యూనిస్టుగా ప్రజలకోసం పనిచేశారని సిపిఎం నాయకుడు రవీందర్‌రెడ్డి అన్నారు. ఏచూరి ప్రథమవర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామగల అశోక్, కంత్రి, ఐలయ్య, గంగరబోయిన సమ్మయ్య, బోదాసు సుధాకర్, బుర్రి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**-సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు , సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూకామ్రేడ్ సీతారాం ఏచూరి బాల్యం నుండే అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకొని పెరిగిన వ్యక్తి అని తెలిపారు. మార్క్సిస్టు భావజాలానికి బద్ధుడై సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. తన జీవితకాలంలో అనేక పోరాటాలను ముందుండి నడిపిన వ్యక్తి అని ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు అని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేసి దేశ రాజకీయాల పట్ల, ప్రపంచ రాజకీయాల పట్ల విశేషమైన అనుభవము గడించి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన నాయకుడని తెలిపారు. ప్రజా ప్రతినిధిగా కూడా పనిచేసే సమయంలో తన గళాన్ని మేధస్సును ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. మార్క్సిస్టు పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న సందర్భంలోనూ పార్టీని ముందుకు నడిపించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. కామ్రేడ్ ఏచూరి పార్లమెంటు లో నిర్వహించిన పాత్ర కానీ దేశంలో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో ఆయన పాత్ర కీలకంగా ఉండేదని తెలియజేశారు. సీతారాం ఏచూరి మరణం భారతదేశ ప్రజానీకానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, బుర్రి ఆంజనేయులు, జినుకల చంద్రమోళి ,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న , లక్క రాజు, బి లక్ష్మి, ఉదయగిరి సరిత , ఐటిపాముల వెంకన్న, గానిపాక విలియం కెరీ, పస్తం ఎల్లయ్య , వీరన్న, ప్రశాంత్, నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## ఏఐటియుసి రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఏఐటియుసి రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ కోరారు. శుక్రవారం స్థానిక నర్సంపేట పట్టణం యందు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో హమాలీ కార్మికుల సమక్షంలో వ్యవసాయం మార్కెట్ యార్డు అమాలి దాడువాయి చాట స్వీపర్ వర్కర్లు యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ కరపత్రం ఆవిష్కరించారు. మునీశ్వర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 27 2025 మంగళవారం రోజున ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ శ్రద్ధానంద్ గంజ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిజామాబాద్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ యార్డు అమాలి దాడువాయి చాట స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర రెండవ మహాసభలను ప్రతి కార్మికుడు చీమలదండు వేలే చేరుకొని విజయవంతం చేయాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ల సంఖ్యను పెంచి క్రయవిక్రయాలను కొనసాగించాలి మార్కెట్లలో పనిచేసే హమాలీ దాడువాయి చాట స్వీపర్, కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. డిమాండ్లకై చేస్తున్న పోరాటంలో ప్రతి కార్మికుడు నేను సైతం అంటూ ప్రతి కార్మికుల్ని కలుపుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వరంగల్ జిల్లా కార్మిక సంఘ కార్యదర్శి అక్క పెల్లి రమేష్, బొల్లం ప్రసాద్, వైనాల యాకయ్య, పిట్టల సదానందం, సుధాకర్, పిడుగు మొగిలి, బండారు ఉప్పలయ్య,అజ్మీర లక్ష్మణ్ కృష్ణ, నాగులు, జనార్ధన్ రవి, ఓదెల కనకమల్లు, ముసుగు కుమారు, బొజ్జ లక్ష్మయ్య తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని నర్సంపేట డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవ్ ఆర్టీసీ డే నిరసన కార్యక్రమాన్నిప్రతి కార్మికునికి బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలని,ఆర్టీసీలే విద్యుత్ బస్సులు కొనేందుకు నిర్వహించేందుకు నడిపించేందుకు అవకాశం ఇచ్చి నిధులు ఇవ్వాలన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని,ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసీలకు చెల్లించాలన్నారు.అలవెన్స్ అన్నింటిని 5 రేట్లు పెంచి అమలు చేయాలని, పెండింగ్ వేతన ఒప్పందాలు వెంటనే చేసి ఆరియర్స్ చెల్లించాలి, బాడీ బిల్డింగ్ యూనిట్స్ వర్క్ షాపుల తరలింపులు నిలిపివేయాలి,ఆస్తులు నగదీకరణను నిలిపివేయాలి. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు సెక్రటరీ ఓరుగంటి కొమ్మాలు, ఎండికే మొహినుద్దీన్, ఆర్.శ్రీలత, అరుణ, చేరాలు, డ్రైవర్ బి. లక్ష్మయ్య, డి సదయ్య, జి సురేష్ ,దీప్తి, శ్రీనివాస్ ,ఎన్ అశోక్, రాంబాబు, జి.సుమలత,గ్యారేజీ రాజు, రమేష్ సుమీల,తదితరులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో బోరు మోటర్‌ను ప్రారంభించిన నాయకులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పద్మశాలి కమ్యూనిటీ హాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ బుదవారం ప్రారంభించారు. నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ పద్మశాలి సంఘానికి కమ్యూనిటీ హాల్‌లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయించారు. శుక్రవారం పద్మశాలి కమ్యూనిటీ హాల్ వద్ద బోరు మోటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దండెం రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి హసన్, గుండెకారి వినయ్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ గేమ్స్ నందు గోల్డ్ మెడల్ సాధించిన రవీందర్


నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన స్పోర్ట్స్ గేమ్స్ నందు నర్సంపేట వాసి పూల రవీందర్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈనెల 9, 10, 11 తేదీలలో హైదరాబాదులో నిర్వహించిన నేషనల్ స్పోర్ట్స్ గేమ్స్ లో ప్రథమ చికిత్స అండ్ మెడికల్ హెల్త్ విభాగంలో హైదరాబాదులోని కారాగార శాఖ నందు విధులు నిర్వహిస్తున్న పూల రవీందర్ పాల్గొని ప్రథమ స్థానములో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ ను కేంద్రమంత్రి బండి బండి సంజయ్ చే అందుకున్నారు. పూల రవీందర్ ఆరుసార్లు నిర్వహించిన జాతీయ స్థాయి లో గోల్డ్ మెడల్ సాధించారు. నర్సంపేట పట్టణానికి చెందిన పూల పూలమ్మ, తుకారం దంపతుల కుమారుడు. గతంలో నర్సంపేట 18వ వార్డు సభ్యుడుగా ఎంపికై పనిచేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగం రావడంతో విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తూ స్పోర్ట్స్ గేమ్స్ నందు పాల్గొని ప్రతిభ చూపి గోల్డ్ మేడం సాధించడం పట్ల నర్సంపేట పట్టణవాసులు స్నేహితులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో డిపార్ట్మెంట్ పరంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ గేమ్స్ నందు అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్‌లకు చివరి అవకాశం

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో మిగిలిపోయిన మొదటి సంవత్సరం సీట్లకు చివరి అవకాశం గా దోస్తు ద్వారా స్పాట్ ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో మిగిలిపోయిన సీట్లు వివరాలు గ్రూపుల వారీగా దోస్తు వెబ్సైట్లో ఉన్నాయని, ఈనెల 15, 16 తేదీలలో కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అప్లికేషన్ సబ్మిట్ చేసుకోవాలని, జీవో మరియు రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని ఇందులో స్థానిక స్థానికేతర విద్యార్థులు ఎవరైనా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలుపుతూ స్పాట్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు ప్రభుత్వ స్కాలర్షిప్ వర్తించదని కావున వారు కళాశాల ఫీజు చెల్లించవలసి ఉంటుంది అని గమనించగలరు. విద్యార్థులు ఎవరైనా కూడా డిగ్రీలో ప్రవేశాలు పొందాలని అనుకుంటే కళాశాల దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ ను తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి సంప్రదించగలరని తెలియజేశారు.

## విదుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలానికి కేటాయించబడిన గ్రామ పాలన అధికారులు శుక్రవారం విదుల్లో చేరారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రెవిన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించే విషయం తెలిసిందే. గతంలో ఉన్న వీఆర్వోల స్థానంలో గ్రామ పాలన అధికారులను ఏర్పాటు చేసింది. కాగా రెండు రోజుల క్రితం జరిగిన నియామకపు ప్రక్రియలో భాగంగా మండలానికి జీపీవోలు కేటాయించబడ్డారు. వారంతా రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబీద్అలీని కలిసి జాయినింగ్ పత్రాలు అందించారు. కాగా గ్రామాల వారిగా నియమితులైన జీపీవోల వివరాలు ఇలా ఉన్నాయి. అక్కల్‌చెడకు నర్సింహస్వామి, అమీనాబాద్ 1కి ఎం.రాజు, అమీనాబాద్ 2 బి.రాజేందర్, చెన్నారావుపేటకు విజయశంకర్, ఉప్పరపల్లికి జి.అశోక్, పాపయ్యపేట 1కు నరేందర్, లింగాపురంకు రవీందర్, లింగగిరికి ఎండి అంకూస్, ఎల్లాయిగూడెంకు రాకేష్, పాపయ్యపేట 2కు వీరన్న, జల్లికి టి.చిరంజీవి, కోనాపురంకు వి.బుచ్చయ్యలు ఉన్నారు. వీరి జాయినింగ్‌తో ఇక గ్రామస్థాయిలో రెవిన్యూ కార్యక్రమాలు మరింత బలోపేతం కానున్నాయి.



# బిఎంఎస్ కార్మిక పోరాట ధర్నా

## భూపాలపల్లి జీఎం కార్యాలయం ముట్టడి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక పోరాట ధర్నా భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రసిడెంట్ కార్మిక సమస్యలపై మాట్లాడినారూ. ఈ నిరసన ధర్నా కు అధ్యక్షత భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ అధ్యకత వహించారు. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ద్వారా మెమోరాండం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్యులకు పంపించడం జరిగింది. సింగరేణి చేర్మెన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ బలరాం ద్వారా పై కార్మిక డిమాండ్స్ వెంటనే పరిష్కార మార్గంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ నిరసన ధర్నా. డిమాండ్స్:1.నూతన బొగ్గుగనుల ఏర్పాటు సింగరేణి, నైవేలి బొగ్గు కంపెనీలను కాపాడాలి.2.బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50!! వరకు కంపెనీ రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా బొగ్గుఉత్పత్తి జరగేలా చుడాలి.3.కార్మికులకు ఇన్కమ్ ట్యాక్స్ రియాంబర్స్ మెంట్ చేయాలి4.సింగరేణి కార్మికులకు స్వంత సొంతింటి కళ 2గుంటల స్థలంతో నెరవేర్చాలి.5.సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 40శాతం వాటాను ఇవ్వాలి. 6.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూా 42,700 కోట్ల బకాయిలు తక్షణమే సింగరేణికీ చెల్లించాలి.7.మెడికల్ బోర్డ్ లో కార్మికులందరి అభిప్రాయంతో ఏకిభవిస్తూ ఆన్ ఫిట్ చేయాలి. 8. కార్మికులకు అందుబాటులో వరంగల్ గ్రీన్ హైవే లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలి.9.సింగరేణిలో మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి.10. సీఎం పిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలి. పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి11.కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలి.12, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, వైద్య సౌకర్యం, క్వార్టర్స్ వసతి, సీఎం పిఎఫ్ ఖాతాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.ఈ సమావేశంలో ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజంధర్, పంద్రాల మల్లేష్, రేణికుంట్ల మల్లేష్ , రాసకట్ల నర్సింగరావు, కొత్తూరు మల్లేష్, కడారి శంకర్ బత్తుల స్వామి , తాండ్ర మొగిలి, ఒరం లక్ష్మణ్, కే భాస్కర్ , గట్ల మల్లారెడ్డి ఎండి యూసఫ్, పని రమేష్, పునీత్ రావ్, చిట్యాల ప్రవీణ్, అడపరాజు, నందన బోయిన రాజు, సారా శ్రీనివాస్, ఓ రామచందర్, అన్నం శ్రీనివాస్మహిళా కార్మికులు అమృత, రజిత, అనిత, రమ, లక్ష్మి ,నీలిమ ,రమ రేణుక, సుజాత. నాయకులు కార్యకర్తలు కార్మికులు నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి 33 బై 11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతు పనుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 9:30 వరకు జంగేడు సబ్స్టేషన్లో 9:30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విద్యారంగ సంవత్సరం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదునపు కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాలల,కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను వెంటనే అధికారులు గుర్తించి కొత్త భవనాలు నిర్మించాలని , కొత్త పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. యూనివర్సిటీ పీజీ కళాశాల కోసం సొంత భవనాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. సొంత భవనం అయ్యేలోపు పీజీ కళాశాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు గదులను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్ విడుదల చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ ఫీజులు దోపిడి అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని జోసెఫ్ తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్, మేడి శేఖర్, ఎండి హమీద్, శేఖర్, విష్ణు పవన్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఏచూరి ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చిన సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్లో కామ్రేడ్ సీతారాము ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. కామ్రేడ్ సీతా రామ్ ఏచూరి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పూలమాల లేచి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం దేవేందర్ అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బంధు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కామ్రేడ్ సీతారామయ్య చూరి 1952 ఆగస్టు 12న మద్రాసులో జన్మించారు. వారు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన నివాసి. వారి తాతగారు మద్రాసు హైకోర్టులో. వారి తల్లి కలపకం దుర్గాబాయి తో కలిసి పని చేశారు. ఏచూరి గారి మేనమామ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చీప్ సెక్రెటరీగా పనిచేశారు మోహన్ కందా . సీతారాం ఏచూరి వారి మేనమామ సాయంతో హైదరాబాదు ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. విద్యార్థి ఉద్యమాల్లో స్వర్గా పాల్గొన్నటువంటి నాయకుడు. బెంగాల్ నుంచి రెండుసార్లుగా ఎంపీగా ఎన్నికయ్యారు. ఉత్తమ పార్లమెంటరీగా పనిచేశారు. సాధారణంగా జీవించి ఉన్నతంగా ఆలోచించారు సీతారాం ఏచూరి గారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజలను విముక్తి కోసం కూడి లేని వాళ్లకు కూడు పెట్టాలని జాగ లేని వాళ్లకు జాబు ఉండాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించబడాలని. ధరలు తగ్గించాలని. పేద ప్రజల రాజ్యం రావాలని, కార్మిక వర్గ నాయకత్వన విప్లవం విజయవంతం కావాలని పోరాడినటువంటి వ్యక్తి. దోపిడికి వ్యతిరేకంగా పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినటువంటి వ్యక్తి సీతారాం ఏచూరి. వారి ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ శ్రేణులంతా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సమర సమరశీల పోరాటాలు నిర్వహించాలని పార్టీ జిల్లా కార్యదర్శి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, గడ్డం భాస్కర్, చిలుక బిక్షపతి, మేకల మహేందర్, జ్ఞానేశ్వరి, డి రాజేశ్వరి, గూట్ల రాజేశ్వరి, మామిడిలా రాధా, షేక్ జూబ్లీ, కాదాసీ సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ లావుడ్య జయపాల్

చిట్యాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని రాణించాలని ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ లావుడ్య జయపాల్ అన్నారు. ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అధ్యక్షతన జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ లావుడ్య జయపాల్, డి వై ఎస్ ఓ చిర్ర రఘు లు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం అలవాటుతోందని పేర్కొన్నారు. గెలుపు ఓటమిలు సహజమని, నేటి ఓటమిని రేపటి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ ఎంఈఓ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలు అనేవి రెండు కళ్ళతో సమానమని అన్నారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని జాతీయ స్థాయికి ఎదగాలని తెలిపారు. ఎస్ జి ఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సూదాం సాంబమూర్తి మాట్లాడుతూ అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో సుమారు 450 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులను జోనల్ స్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు సూధం సాంబమూర్తి, బండి ప్రసాద్, నూకల లింగయ్య, గాజర్ల శ్రీనివాస్, స్వరూపారాణి, ఉమా, వెన్నెల, శారద, అశోక్, చిట్టి భాస్కర్, సురేష్, రఘుపతి, సి ఆర్ పి నరేష్, ఎం ఆర్ సి సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్యాల లో ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలను మండల కార్యదర్శి చింతల రజనీకాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ భూక్య నవీన్ , కొమురయ్య, సారయ్య, కల్పన, రాజ్ కుమార్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల్యవివాహాల వ్యతిరేక దినోత్సవం

## కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జామా మసీద్ ప్రాంగణంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల మత పెద్దలు మతగురువులు మరియు ప్రజల్లో అవగాహన కోసం ప్రపంచవ్యాప్తంగా 39 దేశాలలో సెప్టెంబర్ 12 నుండి 14 వరకు ప్రపంచ బాల్యవివాహాల వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ఉంది అందులో వివాహాలను నిర్వహించే మత పెద్దలు గురువులను భాగస్తులను చేస్తూ బావి భారతం నిర్మాణానికి మత గురువులు చేయుటనివ్వాలంటూ నేడు జామా మసీద్ కమిటీ సభ్యుల చే బాల్యవివాహాలను అరికట్టడం కోసం బాలికల అభ్యున్నతి కోసం బలమైన భారతదేశ నిర్మాణం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు హబీబ్ ఆఫీజ్, మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, ఇమ్రాన్ బాబర్ ఇస్మాయిల్ ఫయాజ్ ముస్లిం సోదరులు మరియు చైల్డ్ రైట్స్ డిపార్ట్మెంట్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ సామల శ్రీలత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

గార్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని సొసైటి కార్యాలయం, ముల్కనూరు గ్రామంలో కొనసాగుతున్న యూరియా పంపిణీ, స్థానిక కేజీబివి పాఠశాల, కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. యూరియా పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం సరఫరా చేస్తూ, వచ్చే యూరియాకు సంబందించి ముందస్తు సమాచారం



ఇవ్వాలన్నారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కేజీబివి పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలను, కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లను పరిశీలించారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదుల నేపథ్యంలో సబ్‌సెంటర్‌లో వైద్యులు సిద్దంగా ఉండాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాతా శిశుమరణాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌పెషంట్, ఔట్‌పెషంట్ సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి డిపివో హరిప్రసాద్, తహశీల్దారు శారద, ఎంపిడివో మంగమ్మ, వ్యవసాయ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిట్ కాయిన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం

**-కేసు నమోదుచేసిన సిఐ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని బిట్‌కాయిన్ పేరుతో ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శుక్రవారం టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఒక బాధితుని మొబైల్‌కు వాట్సప్ ద్వారా పాడి.కామ్ అని మెసెజ్ వచ్చిందని తనకు వివాహం అయిందని చెప్పి ఏటువంటి వివరాలు ఇవ్వలేదన్నారు. కొన్ని రోజుల తర్వాత అదే వాట్సప్ నెంబర్ నుండి బిట్‌కాయిన్ ట్రేడింగ్ గురించి చెప్పి ఇందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువమొత్తంలో డబ్బులు వస్తాయని చెప్పి లింక్ పంపగా బాధితుడు లింక్ ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వారు చెప్పిన విధంగా మొదట యాభైవేలు, తర్వాత ఐదు లక్షలు పంపించగా వారు బాధితుని వాలెట్‌లో పది లక్షలు ఉన్నట్లు చూపించి నమ్మపలికారు. ఇది నిజం అనుకొని నమ్మి పలు దఫాలుగా వారు చెప్పినట్లుగా వివిధ అకౌంట్‌లకు రూ.32,53,447 రూపాయలు పంపించాడని తర్వాత బాధితుని అకౌంట్లో ఎటువంటి నగదు జమకాలేదని ఇంకా డబ్బులు అడుగుతుండడంతో తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కంబాలపల్లి పాఠశాలకు టీవి బహుకరణ

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ టీవిని పాఠశాల పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి తన తండ్రి నర్సయ్య జ్ఞాపకార్థం అందజేశారు. ఈ సందర్భంగా కోలిశెట్టి సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డిల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు లక్ష్మికి అందజేశారు. ఈ మేరకు కంబాలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డోలి గిరిజ మాట్లాడుతూ పాఠశాలలో ఏఐ తరగతులకు, డిజిటల్ తరగతుల బోధనకు ఉపయోగపడే స్మార్ట్ టీవిని బహుకరించడం ఆదర్శనీయం అన్నారు. స్మార్ట్ టీవి ద్వారా పిల్లలు ప్లే వే మెథడ్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థంచేసుకుంటూ నేర్చుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, రవి, శ్రీజ, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ అలివేలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్‌గా శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని చింతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బానోత్ శంకర్‌నాయక్ జిల్లా విద్యాశాఖ అకౌంట్ ఆఫీసర్‌గా అధనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్ సీరోలు ఎంఈవో, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ లచ్చిరాంతో కలసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయి పదవులను అదిరోహించాలని అన్నారు. నిత్యం పిల్లల చదువుపట్ల శ్రద్ధచూపి అనేకమంది పిల్లలను ఉన్నతస్థాయికి ఎదిగేలా కృషిచేస్తున్నారన్నారు. తన దగ్గర చదువుకున్న పిల్లలు ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు. వృత్తిలో నిబద్ధతతో పనిచేసేవారని అన్నారు. వారి వెంట ఉపాధ్యాయులు, అకౌంటెంట్‌లు పల్లవి, విమల తదితరులు ఉన్నారు.



## ట్రాఫిక్‌కు ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలో నర్సంపేట బైపాస్ జంక్షన్‌లో వ్యాపారం చేస్తున్న షాప్ యజమానులతో మాట్లాడి రోడ్డుకు ఇరుప్రక్కల ఫుట్‌పాత్‌లపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ప్రజావాణాకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

**-పోస్టర్ ఆవిష్కరించిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఈ నెల 19న నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని మాజీమంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని బంజారా భవన్‌లో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం పోరాడుతున్న సమయంలో కొన్ని దుష్టశక్తులు సమిష్టిగా గుమిగూడి మన లంబాడీలను ఎస్టీ కాదని, ఎస్టీ జాబితా నుండి తొలగించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడ జాతిపై ఎవరైనా కుట్ర చేయాలని చూస్తే సమిష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

## కారు కిందపడి మూగజీవి మృతి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:

మహబూబాద్ పట్టణంలోని నెహ్రుసెంటర్‌లో కారు కిందపడి మూగజీవి మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక నెహ్రుసెంటర్‌లో ఒ వ్యక్తి తన కారును పార్కింగ్ చేసి వెళ్లాడు. ఈ క్రమంలో ఆగిఉన్న కారు ముందు లేగదూడ పడుకొని ఉంది. తిరిగి వచ్చిన డ్రైవర్ ఇది గమనించ కుండా కారును తీస్తున్న క్రమంలో లేగదూడ మీద నుండి కారు వెళ్లడంతో దూడ అక్కడికక్కడే మృతిచెందింది.

## కామ్రేడ్ భూక్య పత్తికి విప్లవ జోహార్లు

బయ్యారం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ జగనతండాకు చెందిన భూక్య పత్తినాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఆయన మృతి పట్ల బయ్యారం సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి విచారం వ్యక్తం చేస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు ఐలయ్య, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి గుగులోతు సక్రులు పత్తినాయక్ భౌతికకాయంపై అరుణపతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. భూక్య పత్తి పేద రైతుగా జీవిస్తూ దొరన్న నాయకత్వంలో పార్టీ సభ్యునిగా పనిచేసి అనేక ప్రజా పోరాటాల్లో క్రియాశీల పాత్ర పోషించారన్నారు. ఈ సందర్భంగా అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆంగోతు మంగ్య, మండలపార్టీ నాయకులు రామచంద్ర మురళి, తోకల వెంకన్న, ధరావత్ మంగిలాల్‌లు నివాళులు అర్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో బీమ్లా, నర్సింగ్, బావ్‌సింగ్, బద్రు, సహదేవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు చేయూత

బయ్యారం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్దనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవాసమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జనార్దనపురం గ్రామానికి చెందిన సింగు పూలమ్మ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబానికి శుక్రవారం 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్లకు సీతారాం ఏచూరి ఆదర్శం



నెల్లికుదురు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:

కామ్రేడ్ లకు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆదర్శమని, ఆయన సేవలు మరువలేనివని సిపిఎం నెల్లికుదురు మండల కమిటీ కార్యదర్శి ఇసంపేల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నెల్లికుదురు దిశిలీ పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లార్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీ జేఎన్టీయూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా,కేంద్ర కమిటీ సభ్యుడిగా పోలీట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్య తరగతి ప్రజల తరపున అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారు అన్నారు.అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఏచూరి గారి ఆశయాలు కొనసాగించడానికి మనందరం పని చేయడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ .మచ్చ వెంకన్న ఐల్లెష్ నాగరాజు వెంకన్న నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పంటలతోనే ప్రజలకు ఆరోగ్యం

ఇనుగుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని నర్సింగాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అన్నారు మండలంలోని నర్సింగాపురం పాఠశాల లో జీవనాధార సొసైటీ ద్వారా అందించిన సేంద్రియ పద్ధతిలో పండించిన రాగులు సజ్జల ద్వారా తయారు చేయబడిన రాగిజావ శుక్రవారం ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు స్వచ్ఛందంగా అందించిన సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే సేంద్రియ ఎరువుల ద్వారా అన్ని రకాల పంటలు పండించే విధంగా రైతులకు సహకరించాలని అన్ని రకాల పంటలను పండించి జిల్లాలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జీవనాధార సొసైటీ అధ్యక్షురాలు సక్రుబాయి పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-34 మందికి37,000వేల రూపాయల జరిమానా**

**-పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త:



పసర గోవిందరావుపేట, రహదారి, చౌరస్తాలో, మండల కేంద్రంలో క్రాస్ రోడ్ లో, చల్వాయి వెళ్లే రహదారులలో తనిఖీలో భాగంగా వాహనాలు నడిపిన34 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని గుర్తించారు. శుక్రవారం వీరిని ములుగు జె ఎఫ్ సి ఎం. మెజిస్ట్రేట్ జ్యోష్ణ,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 34 మందికి 37, 000/వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.కమలాకర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం ఎస్. ఐ. జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవం

**-ప్రిన్సిపల్ పొక్కుల సదానందం**

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబరు 12:



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్‌లో శుక్రవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు కళాశాల ప్రథమ సంవత్సరములో 301, ద్వితీయ సంవత్సరంలో 256 మొత్తం 557 అడ్మిషన్లు చేసిన సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యాపక అధ్యాపకేతర బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపక బృందం పనిచేస్తున్నారని, కమిషనర్ అనేక సంస్కరణలు చేస్తున్నారని అన్ని కళాశాలలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఎంసెట్లో ఉచితంగా చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కనిపిస్తున్నదని ప్రజా భాగస్వామ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి విద్యార్థులు మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు. కళాశాలలో 557 అడ్మిషన్లు అయిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదర్ గౌడ్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాదిక్ అలీ, పర్వీన్ బేగం, చొప్పరి శ్రీనివాస్, రవికిరణ్, రియాజ్, సురేందర్, కిరణ్ కుమార్, శ్రీను, నవీన్ కుమార్, స్వాతి, సరిత, స్వరూప, సృజన, స్వాతిరాణి, భాగ్యలక్ష్మి, లక్ష్మి ,రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బొడ్డెమ్మ పండుగ సందడి



ఇనుగుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

బొడ్డెమ్మ పండుగ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ముందు వచ్చే ఒక సాంప్రదాయ వేడుక దీనిని మహిళలు బాలికలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర పుష్పలత,బొమ్మెర రజిని, భైరు కవిత,భైరు మంజుల,భైరు భవాని,భైరు రజిని,భైరు సంధ్య,గండు స్వాతి,తుమ్మనపల్లి శ్రీదేవి,మద్దెల సైదమ్మ,పోలోజు భాగ్యమ్మ,పోలోజు శ్రీదేవి,పోలోజు సరిత,కొయ్యడి సునీత,కురిమల గీత,భైరు వింధ్య,నిత్విక,ఐశ్వర్య,స్నేహ, శాన్విక తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలి

ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని భాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు, మల్లంపల్లి మండలాల సంయుక్త సమావేశము గున్నాల రాజకుమారి, అంకం పద్మ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలలో వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అంటే ప్రభుత్వానికి, అధికారులకు చిన్నచూపు అన్నారు. అందుకే వారి సర్వీసు,సేవాభావానికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా హేళనగా చూస్తున్నారు. అన్నారు,వంట కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతూ అనేక దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే వంటలు చేస్తున్న సందర్భంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు పోయే పరిస్థితులు కూడా జరిగాయి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గాంధినగర్‌లో, హన్మకొండ జిల్లా కటాక్షపూర్ లో,నిన్న నిజామాబాద్ జిల్లా అమ్రాధ్ ఉన్నత పాఠశాలలో లలిత అనే కార్మికురాలు ఇలా గంజి పడి ఒకరు, కుక్కర్ పేలి ఒకరు కూర పడి ఒకరు ఇలా అనేక మంది వంట కార్మికులకు విపరీతమైన గాయాలై నడువలేని స్థితిలో ఉన్నారు అన్నారు. .ఈ సమావేశంలో గున్నాల రాజకుమారి,గుండ్రెడ్డి శ్రీనివాస్,మాలగాని కమల,పౌర రాధ,మాడిశెట్టి భాగ్య,సలువాల స్వరూప, కొత్త కనుకలక్ష్మి, సుగుణ,పల్లెవేణ మల్లిఖాంభ, తదితరులు పాల్గొన్నారు...

# తొర్రూరు వార్త

## గ్రామాల వారిగా పాలనాధికారులు

**-తహసీల్దార్ నరేష్**

నెల్లికుదురు,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాలకు గ్రామపాలనాధి కారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వుల మేరకు మండలంలోని గ్రామాలకు కేటాయించినట్లు స్థానిక తహసీల్దార్ చందా నరేష్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... మేచరాజుపల్లి రెవెన్యూ క్లస్టర్‌లో మేచరాజుపల్లి గ్రామానికి ధారవత్ గోపీసింగ్,ఎర్రబెల్లిగూడెం,రామానుజపురం గ్రామానికి పులుగుజ్జ మధుసూదన్, బ్రాహ్మణ కొత్తపల్లి క్లస్టర్‌లో బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి అరిగె సందీప్,కాచికల్ క్లస్టర్‌లో కాచికల్ గ్రామానికి నారబోయిన వెంకటరమణ,నైనాల క్లస్టర్‌లో నైనాల గ్రామానికి మురళి ఆనిరెడ్డి, నెల్లికుదురు క్లస్టర్‌లో నెల్లికుదురు గ్రామానికి గంగినేని ఉప్పలయ్య, రాజులకొత్తపల్లి క్లస్టర్‌లో రాజులకొత్తపల్లి గ్రామానికి పేసరు రమేష్,ఆలేరు క్లస్టర్‌లో ఆలేరు గ్రామానికి జనార్ధన్ మునరి, నరసింహులగూడెం క్లస్టర్‌లో నరసింహులగూడెం గ్రామానికి కుంట నవీన్, వావిలాల క్లస్టర్‌లో వావిలాల గ్రామానికి లకావత్ దివ్య భారతి,శ్రీరామగిరి క్లస్టర్‌లో శ్రీరామగిరి గ్రామానికి గుమ్మడి విజయ్,మధనతుర్తి క్లస్టర్‌లో మధనతుర్తి గ్రామానికి మండల బిక్షపతి,మునిగలవీడు క్లస్టర్‌లో మునిగలవీడు గ్రామానికి షేక్ అఫ్జల్, రావిరాల క్లస్టర్‌లో రావిరాల గ్రామానికి ఉపేంద్ర ఎలిశాలను గ్రామపాలనాధికారులుగా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## యూరియా పంపిణిని పరిశీలించిన ఎస్పీ రాంనాథ్ కేకేన్



ఇనుగుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా టోకెన్ల పంపిణీ ని పరిశీలించి, రైతులకు ఎరువులు సక్రమంగా చేరేలా చూడాలని అధికారులకు ఆదేశించారు ఈ పర్యటనలో ఆయన రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీని పర్యవేక్షించారు అవకతవకలు జరగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులు పంపిణీ చేయాలని ఏవో భూఖ్య మహేందర్ కు సూచించారు యూరియా కొరత ఉందని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఎస్పీ ఈ తనిఖీలు చేశారు రైతులు ఆందోళన చెందవద్దని ఎరువులు దశలవారీగా వస్తాయని ఎస్పీ రైతులకు భరోసా ఇచ్చారు కాగా కలెక్టర్ ఆదేశానుసారం రైతు భరోసా పడే వరుస క్రమంలో మండలంలో రైతులకు యూరియా అందిస్తూ సమన్వయం చేస్తున్న ఏవో, ఏఈఓ లను, మరియు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా ?

**పాలంపేటలో ప్రధాన రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం**

**2 రోజులుగా పత్రికల్లో వస్తున్న కథనాలపై స్పందించని అధికారులు**

ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన లోతైన గుంత ప్రమాదభరితంగా మారింది. రోడ్డుపై ఉన్న ప్రమాదకర గుంతలో వాహనాలు దిగబడుతూ ఉండడంతో పత్రికల్లో (వార్త) రెండు రోజులుగా కథనాలు వస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు గానీ జిల్లా అధికార యంత్రాంగంగాని స్పందించకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డును మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన డీఈవో దక్షిణామూర్తి

*కేసముద్రం 12 సెప్టెంబర్ ప్రభాతవార్త...*

.కేసముద్రం విలేజి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల యూపీ లెవెల్ కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యా శాఖాధికారి దక్షి ణామూర్తి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా టెక్స్ట్ బుక్స్ డిపోను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాల ద్వారా తమ బోధన సామర్థ్యాలను విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. అలాగే ఖాన్ అకాడమీ డిజిటల్ తరగతులను ఉపయోగించుకొని మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. అనంతరం జిల్లా పాఠ్యపుస్తకాల డిపోను పరిశీలించి పుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచాలి



అన్నారు. ఈనెల 15వ తారీకు నుండి పాఠ్య పుస్తకాలు (రెండవ భాగం), ఉల్లాస్ పుస్తకాలు, డిజిటల్ లెర్నింగ్ పుస్తకాలు, పదవ తరగతి అభ్యాస దీపికలు వివిధ మండలాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్, డి ఎస్ ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్, టెక్స్ట్ బుక్స్ డిపో మేనేజర్ చీకటి వెంకటరామ నరసయ్య, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అవగాహన సదస్సు

*. కెసముద్రం 12 సెప్టెంబర్ ప్రభాతవార్త..*

.. తల్లిదండ్రులు వారి పిల్లలపై అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై నరేష్ అన్నారు. మండలంలోని కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలు దుష్పరిణామాలు విద్యార్థులు మరియు సమాజంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు గంజాయి చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక సిద్ధపెట్టాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఏదైనా సమస్య వస్తే వెంటనే 100కు ఫోన్ చేయాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అదోహరించాలని తల్లిదండ్రుల కన్న కలలను నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ నరసయ్య అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ఆరంభమైన బొడ్డెమ్మ సంబురాలు



*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రధాన సాంప్రదాయ పండుగల్లో ఒకటైన బొడ్డెమ్మ సంబురాల సందడి శుక్రవారం నుండి ప్రారంభమైంది. ప్రతియేటా బతుకమ్మ పండుగకు ముందు బహుళ పంచమి నుండి ఈ బొడ్డెమ్మ వేడుకలను ప్రారంభించి అమావాస్య వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించి ఆఖరి రోజు నిమజ్జనం చేయడం ఆనవాయితి. బాలికలు, యువతులు, ముత్తైదువలు ఈ బొడ్డెమ్మ వేడుకలు నిర్వహిస్తారు. ప్రకృతి పండుగా చెప్పుకునే బొడ్డెమ్మ



పండుగను స్త్రీశక్తికి ప్రతీకగా జరుపుకుంటారు. ఒక పీటపై ప్రత్యేకంగా సేకరించి తెచ్చిన మట్టితో బొడ్డెమ్మను తయారు చేసి తీరొక్కపూలతో అలంకరించి, పసుపుతో గౌరమ్మను ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం బొడ్డెమ్మ, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తారు. చివరి రోజు బొడ్డెమ్మను సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఈ సంవత్సరం కూడా బొడ్డెమ్మ పండగ శుక్రవారం నుండి ప్రారంభమైన క్రమంలో గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి, సనాతన శివాలయంలో, పట్టణంలోని సింధూర్‌మార్గ్‌లో ఈ వేడుకలను ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా బొడ్డెమ్మ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ రెండు ఆలయాల్లో, సింధూర్‌మార్గ్‌లో తొలిరోజు మహిళలు ఉత్సాహకంగా పీట బొడ్డెమ్మను తయారు చేసి పూలతో అలంకరించి గౌరమ్మ పూజలు చేసారు. బతుకమ్మ పాటలతో కోలాటాలు వేసారు. ప్రతిరోజు ఆటపాటల తర్వాత బొడ్డెమ్మలను సురక్షిత స్థలాల్లో భద్రపరచి ఈనెల 20న పట్టణంలో అట్టహాసంగా ఊరేగించి సమీపంలోని పాకాలవాగులో నిమజ్జనం చేయనున్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో సత్తా చాటిన జే ఎల్ ఎన్ వైసీ

*కొత్తగూడ సెప్టెంబర్ 12 ప్రభాత వార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వినాయక చవితి వేడుకలు నిర్వహించిన 40,000 ఆర్గనైజేషన్ లు పోటీలో ఉండగా మన జే ఎల్ ఎన్ వై సీ టాప్ టెన్ లో ఒకటి గా నిలిచి రెండు తెలుగు రాష్ట్రాలలో మన కొత్తగూడ ఖ్యాతిని చాటింది. మన జే ఎల్ ఎన్ వై సీ యూత్ చేసిన కృషి ని గుర్తించి 10 టీవి యాజమాన్యం హైదరాబాద్ బంజారా హిల్స్ లోని 10 టీవి ప్రధాన కార్యాలయం లో జే ఎల్ ఎన్ వై సీ యూత్ అధ్యక్షులు మల్లెల రణధీర్, కొట్టె శ్రీను, యాదగిరి కిరణ్, రాహుల్ లకు బహుమతి అందచేసి మనలోని కర్తవ్యాన్ని పెంపోందించారు.

## నేడు యూరియా పంపిణీ లేదు

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాత వార్త*

మండలంలో ఈనెల 13న అనగా శనివారం రోజు యూరియా పంపిణీ కార్యక్రమం లేదని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. మండలానికి యూరియా అలాట్మెంట్ అయిన తర్వాత పంపిణీ చేసే తదుపరి తేదీని ప్రకటిస్తామని అంతవరకు మండలంలోని పిఎసిఎస్ పరిధిలోని యూరియా పంపిణీ కేంద్రాల వద్దకు రైతులు ఎవరు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిని గమనించి రైతులు సహకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని గూడూరు, తీగలవేణి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఈనెల 13న కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక విద్యుత్ అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ల నిర్వహణ పనులు చేపడుతున్నందున ఆరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరగుతుందని తెలిపారు. దీని వల్ల గూడూరు, తీగలవేణి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల వారికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 15న తహసిల్ కార్యాలయ ముట్టడి

*గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 15న చేపడుతున్న గూడూరు తహసిల్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని చేయూత పెన్షన్‌దారులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్యమాదిగ, విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు అందించే చేయూత పెన్షన్ల మొత్తాన్ని పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. విహెచ్‌పిఎస్ నాయకులు శ్రీరాములు, ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన టి జి ఆర్ జె సి బాయ్స్ వేలేరు విద్యార్థులు

వేలేరు సెప్టెంబర్ 12 ( ప్రభాతవార్త):పాఠశాల స్థాయి బాల బాలికలలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం కళా ఉత్సవ్ ను ఘనంగా నిర్వహిస్తున్నారు.శుక్రవారం పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ లో శుక్రవారం జిల్లా స్థాయి కళా ఉత్సవాన్ని డి.ఇ.ఓ వాసంతి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సంవత్సరం 12 అంశాలలో పోటీలు నిర్వహించారు.ప్రథములుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి కళా ఉత్సవానికి పంపనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో టీచర్ల వద్ద కొందరు, ప్రొఫెషనల్ కళాకారుల వద్ద మరికొందరు నేర్చుకొని ఈ పోటీలకు హాజరయ్యారు. వారిలో దాగి ఉన్న ప్రతిభను వివిధ విభాగాలలో నిష్ణాతులైన న్యాయమూర్తుల ద్వారా పరిశీలించి విజేతలను నిర్ణయించారు.14 మండలాల నుండి 12 అంశాలలో 93 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.వాయిద్య సంగీతం గ్రూప్ విభాగంలో టి జి ఆర్ జె సి బాయ్స్ వేలేరు కు చెందిన 10 వ తరగతి విద్యార్థి ఎం వినయ్ బృందం జి శివ సాయి తేజ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు ఎం వేదాంత్ బి సందీప్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. వీరు రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

*రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 12*

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరావు. రాయపర్తి సెప్టెంబర్ 12 (వుదయం ప్రతినిధి ): పంటల అదునుకు యూరియా అంధక నెల రోజుల నుండి తిండి తిప్పల మాని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ బేజారవుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేశారు. మండలంలోని 40 గ్రామాల నుండి వేల సంఖ్యలో రైతులు హాజరై ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఏ ప్రభుత్వం అయినా మాకు వరగబెట్టిందేం లేదు. గతంలో కుడా రైతులను ఇబ్బంది పెట్టడం చూసాము. ఇప్పుడు కూడా అదేవిధంగా అమలవుతుంది. లైన్లో చెప్పులు పెట్టడం, అర్ధరాత్రిలు కూడా నిద్రాహారాలు వీడియో కోసం వెయిట్ చేయడం, రైతులకు కొత్త ఏమి కాదు అని కొందరు రైతులు వాపోతున్నారు. .ధర్నాకు మద్దతు తెలిపి రైతులు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ధర్నాలో ఎర్రబెల్లి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులపై మొండి వైఖరి తగదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా త్వరగా స్పందించి ఉంటే ఇలాంటి సమస్య రాబోదని మాజీమంత్రి చేతగాని ప్రభుత్వాలు అని దుయ్యబట్టారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందించకుండా అన్నదాతలను హరిగోశ పెడుతున్నాడని వాపోయారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆరు నెలల ముందే యూరియా దిగుమతి చేసి నిల్వ ఉంచి సకాలంలో రైతులకు అందించామని అన్నారు. తక్షణమే యూరియా అందించి రైతులను ఆదుకోవాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు .సుమారు గంటపాటు జాతీయ రహదారిపై వాహనాలు స్తంభించిపోయాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ధర్నాను విరమింప చేసే ప్రయత్నం చేశారు. ఎర్రబెల్లిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు రైతులకు మధ్య తోపులాట జరగడంతో అక్కడ కాసేపు తీవ్ర ఉద్రికత వాతావరణం నెలకొంది అయినప్పటికీ ఎస్సై ముత్యం రాజేందర్, వర్ధన్నపేట ఎస్సై రాజు సిబ్బందితో కలిసి తమ వాహనంలో ఎర్రబెల్లిని అరెస్టు చేసి వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన 63,31డివిజన్లో కార్పొరేటర్లు

*సెప్టెంబర్12 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం అనుక్షణం ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 35 సంవత్సరాల నుంచి ఏకధాటిగా పోరాటం చేస్తున్న అన్న మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన 63,31 డివిజన్లో కార్పొరేటర్లు విజయ శ్రీ సయ్యద్ రజాలి మామిడాల.రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్ రాజ్,నదునూరి.కుమార్ స్వామి మాదిగ,బబ్లు.రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ప్రభుత్వ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలి**

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**-బోర్లగూడెంలో గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన**

మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త





గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహాముత్తారం మండలం బోర్లగూడెంలో 20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మోలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రజా సదుపాయాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాల్వలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తున్నామని ఆ క్రమంలోనే రేషన్ కార్డులు, పేదలకు, సన్న బియ్యం, 200లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తు, 500లకే సబ్సిడీపై సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల-సమ్మయ్య, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్‌లను ప్రోత్సహిస్తున్న డిఇఓను సస్పెండ్ చేయాలి

**-ప్రజాసంఘ నాయకుల డిమాండ్**

కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తున్న డిఇఓను సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ..జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఈ మధ్యలో చేపట్టిన వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలనీ ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. 2024లో విద్యాశాఖ డైరెక్టరేట్ మార్గదర్శకాలను అనుసరించి ఏ ఒక్క టీచర్‌ను కూడా జిల్లా విద్యాశాఖలో నియమించరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆ మార్గదర్శకాలను డిఇఓ యం.రాజేందర్ తుంగలో తొక్కి విద్యాశాఖ కార్యాలయంలో సీఎంఓ, ఏఎంఓ, జీసిడిఓ, డిసిఈబి, డిప్యూటీ సెక్రటరీలతో పాటు ఏసిజిఈ, అసిస్టెంట్ సెక్రటరీ లను నియమించారని పేర్కొన్నారు. ఈ పోస్టుల్లో నియమించాలంటే ఎస్ఎస్ఏ (సర్వశిక్ష అభియాన్) నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులనీ, అదికూడా మూడు సంవత్సరాల వరకే పరిమితి ఉంటుందని, కానీ వీరు ఒక్కొక్కరు నాలుగు సంవత్సరాల నుండి పని చస్తున్నారని తెలిపారు. అదేవిదంగా మొన్న జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో లోపాయికారి ఒప్పందంతో మహాముత్తారం మండలం కొర్లకుంట యంపియుపిఎస్ నుండి స్కూల్ అసిస్టెంట్ (మ్యాత్స్) టీచర్‌ను జిల్లా విద్యాధికారి కార్యాలయం లో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో అక్కడే ఉంటున్నారన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో 2024 మార్గదర్శకాలకు విరుద్ధంగా మల్హార్ మండలం యుపిఎస్ కొండంపేట నుండి ఒక టీచర్‌ను కాటారం మండలం ఎంపిపిఎస్ మేడిపల్లికి అడ్జెస్ట్ చేశారు. అలాగే ఎంపిపిఎస్ మేడిపల్లి నుండి ఒక టీచర్‌ను మళ్ళీ మల్హార్ మండలం ఎంపిపిఎస్ తాడిచర్ల ఎస్సికాలనీకి అడ్జెస్ట్ చేశారన్నారు. మహాముత్తారం మండలం ఎంపిపిఎస్ కిష్టాపూర్ నుండి ఒక టీచర్ ను టేకుమట్ల మండలం ఎంపిపిఎస్ సోమన్‌పల్లికి అడ్జెస్ట్ చేశారు. కానీ మహాముత్తారం, మల్హార్ మండలాల్లో ఇంకా ఉపాధ్యాయులు అవసరం ఉన్నప్పటికీ ఈ రెండు మండలాలు దాటి టీచర్స్ పంపించడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. ఒక టీచర్‌ను అడ్జస్ట్మెంట్ చేయాలంటే దగ్గరలో గల స్కూల్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలా లేకపోతే దూరం ప్రాంతాలకు అడ్జెస్ట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మల్హార్ మండలం వల్లెంకుంట నుండి ఎంపిపిఎస్ ఎడ్లపల్లికి ఒక టీచర్‌ను సర్దుబాటు చేస్తూ ఎంపిపిఎస్ తాడిచర్లకు మరొక టీచర్‌ను అడ్జెస్ట్ చేశారని తెలిపారు. ఈ విధంగా తప్పుడు పద్ధతి లో అడ్జెస్ట్ చేస్తున్న క్రమంలో పారదర్శకత పాటించాలనీ ప్రజాసంఘాలుగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ వర్క్ అడ్జస్ట్మెంట్ సందర్భంగా ఒక లిస్ట్ తయారు చేసి కార్యాలయం నోటీసు బోర్డుపై అంటించాలన్నారు. అలా కాకుండా రహస్య పద్దతిలో వ్యక్తి గతంగా ఆర్డర్స్‌ను వారి వారి సెల్ ఫోన్ వాట్సాప్‌కు పంపించి ఒత్తిడి చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఈ మద్యకాలంలో జిల్లాలో కెజీబివి పాఠశాలల్లో కొన్ని పోస్టులను నింపాలని, వాటిని మేము ప్రాతిపదికన నింపాలని కోరుతున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పుడు ఉన్నత పాఠశాలలకు ప్రమోషన్ సందర్భంగా పీజి హెచ్‌ఎంలు నియమించబడ్డారని, కనుక మహాముత్తారం మండలంలోని సీనియర్ పీజి హెచ్‌ఎంను మండల విద్యాధికారిగా నియమించాలన్నారు.

**-కొసమెరుపు..:** కాటారం మండలం ఎంపియుపిఎస్ అంకుసాపూర్‌లో మంజూరు అయినా టీచర్ పోస్టులు తొమ్మిది కాగా అందులో ఎనిమిది మంది టీచర్‌లు జాయిన్ అయినారని, ఈ స్కూల్ అప్ గ్రేడ్ చేశారని తెలిపారు. ఇందులో ఎనిమిది తరగతులు, 65 మంది పిల్లలు ఉన్నారు కానీ ఇటీవల జరిగిన ప్రమోషన్‌లో ఈ పాఠశాలకు ఇంగ్లీష్ టీచర్‌ను నియమించలేదన్నారు. పైగా ఈ పాఠశాలలో పని చేస్తున్న హిందీ స్కూల్ అసిస్టెంట్‌ను డిప్యూటేషన్ పేరుతో మల్హార్ మండలం రుద్రారం హైస్కూల్‌కు అడ్జెస్ట్ చేశారన్నారు. ఒక పక్క ప్రభుత్వం పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి, ఎఐ ల్యాబ్ ఇచ్చామనీ గొప్పలు చెబుతుంది కానీ ఉన్నఫలంగా సబ్జెక్టు టీచర్స్‌ను వేరే స్కూల్ కు అడ్జెస్ట్ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఉన్న కొద్ది మంది టీచర్స్‌ను తాత్కాలిక వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో నెలలో ఇద్దరు, ముగ్గురు టీచర్లను వేరే స్కూల్‌కు పంపుతూ అంకుసాపూర్ పాఠశాలలో పిల్లలను నాణ్యమైన విద్యకు దూరం చేస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారని, వెంటనే వర్క్ అడ్జెస్ట్ పేరుతో టీచర్‌లను ఇబ్బంది పెట్టకుండా, ఇంగ్లీష్, హిందీ టీచర్‌లను పూర్తి స్థాయిలో అలాట్ చేసి పిల్లలకు నాణ్యమైన విద్యబోధన జరిగే విధంగా సంబందిత అధికారులు చూడాలనీ ప్రజాసంఘాలు, డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్కూల్‌ను మూసేసి ఉన్న టీచర్స్‌ను ఇంటికి పంపిస్తే, మా పిల్లల్ని వేరే పాఠశాలకు పంపించుకుంటామని గ్రామ ప్రజలు మండిపడ్డారన్నారు. వెంటనే ఈవిషయమై మంత్రి శ్రీధర్ బాబు స్పందించి డిఇఓను సస్పెండ్ చేసి, విద్యా వ్యవస్థను మెరుగు పర్చాలని, తక్షణమే ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలనీ ప్రజాసంఘాలు, విద్యావంతులు, మేధావులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కరీంనగర్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ అయితు బాపు, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, ఆదివాసీ మహిళా నాయకురాలు కాలినేని రాజమణి, దళిత సంఘాల నాయకులు మంథని మహేష్, అక్కపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " పీఎం-సూర్యఘర్ "

**- సౌర విద్యుత్‌తో ఆర్థిక లబ్ధిచేకూరుతుంది**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



సౌర విద్యుత్తు వినియోగంతో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో విద్యుత్‌శాఖ ఇంజనీర్లకు సౌర విద్యుత్‌ను విస్తృత పరచాలని గొప్పఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి " పీఎం - సూర్య ఘర్ " : ముఫ్త్ బిజిలి యోజన పైన రెండురోజుల శిక్షణ తరగతుల కార్యక్రమం చేపట్టారు. రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ), జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ (ఎన్‌పీటీఐ), బెంగళూరు ఆధ్వర్యంలో డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, విద్యుత్ శాఖ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ లు టీజీఎన్‌పీడీసీఎల్ ఇంజనీర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా కేంద్రప్రభుత్వం సౌరవిద్యుత్తు కు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సౌర విద్యుత్ వినియోగంతో వినియోగదారులు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చునని తెలియజేశారు. లబ్ధిదారులు తమ ఇళ్లపైన, ఉపయోగంలో లేని వ్యవసాయ భూములలో సౌరవిద్యుత్ ప్యానెల్లని ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి విద్యుత్ బిల్లుల రూపంలో డబ్బు ఆదా అవుతుందని, అంతేకాకుండా గ్రిడ్ కి కనెక్ట్ చేయడం ద్వారా ప్రత్యామ్నాయంగా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 317 సౌర విద్యుత్ నెట్‌మీటర్ కనెక్షన్లు ఉన్నాయని, ఈసంఖ్యను పెంచడానికి అధికారులు, ఇంజనీర్లు సిబ్బంది మరింతగా కృషి చేయాలన్నారు. సౌరవిద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకొని తోటి వినియోగదారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తున్నటువంటి ఇంధన నిలువలు భవిష్యత్తులో కొరత ఏర్పడడంతో పాటు పర్యావరణం కాలుష్యం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో సౌర విద్యుత్ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయ వనరుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకాన్ని సాధ్యమైనంత మేరకు ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన కల్పించడం, గృహ నిర్మాణాల పైనే సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణుమాధవ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలపైన సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుండి 1కిలో వాట్‌కు 30వేల రూపాయలు, 2కిలో వాట్లకు 60వేల రూపాయలు, 3కిలో వాట్లకు 78వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుందన్నారు. సుమారు 300యూనిట్లు వినియోగించే వినియోగదారుడికి ఒక సంవత్సరంలో దాదాపు 20వేల రూపాయలు విద్యుత్ బిల్లుల రూపంలో డబ్బు మిగులుతుందని చెప్పారు. శిక్షణా తరగతులను అధికారులు, ఇంజనీర్లు సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.ఓ జయరాజ్, డీ.ఈ. టెక్నికల్ గణేష్, ఘనపూర్ డీ.ఈ.రాంబాబు, జనగాం డీ.ఈ. లక్ష్మీనారాయణ రెడ్డి, సబ్ డివిజన్ల ఏ.డీ.ఈ లు, సెక్షన్ ఏ.ఈ.లు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వివి ప్యాట్, ఈవీఎంల గోదామును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరచిన వివి ప్యాట్ యంత్రాలు, ఈవీఎంల భద్రత, సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సీల్ వేసిన తాళాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాముల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.